వనితాలోకం

# ఏలుబడి

(పెద్దకథ)

జి. పార్వతి

## 1

శర్మగారింట్లో యిల్లాలు పోవటంతో సంసారంలో కొంత మార్పు వచ్చింది. అదంతా మానవకల్పితం కాకపోయినా అలా జరిగి తీరాల్సివుంది కూడా. ఈ మార్పుతో పెద్దకోడలు ఆండాళమ్మకి కొంత బాధ్యత, గౌరవం తోడుగా ఏర్పడ్డాయి. మామగారు తన ప్లీడరీ పట్టా చేతిలోపడ్డ తరువాత ఆ యిల్లు, అందులో ముఖ్యగది పావిడి ఎప్పుడూ వదలలేదు. యిప్పుడలా కాకుండా పన్నెండో రోజునే తన పుస్తకాల బీరువా, దస్తావేజులతో సహా మేడమెట్ల గది పక్కగదిలో పెట్టవేశారు. పెద్దకోడలు ఈ మార్పుకు కాదనలేకపోయింది. పైగా తనే యింటిని నడిపాలంటే ఆమాత్రం స్థానం కావాలిగా...! అత్తగారు అంత త్వరలో చనిపోతుందని తెలిస్తే తన ప్రేమరాశి అయిన లలితనిగురించి ఏం చెప్పివుండేదో కాని, అదంతా అనుకోకుండా జరిగిపోయింది. లలితకి యిదంతా అర్థంకాక పోయినా "అమ్మ" అని ఒక్కసారి ఎవరైనా పిలవనిస్తే తనివితీరా పిలవా లనిపించింది.

"అమ్మా! చిట్టితల్లీ, పెద్ద ఒదిన ఎలా చెప్తే అలా వినమ్మా, మారాం చేయకు, అమ్మ మాట తలపెట్టకు తల్లీ..." అని విలపించాడు తండ్రి.

పెద్దన్నగారు లలిత తల నిమురుతూ "బుజ్జిగాడితో ఆడుకుంటూ కులాసాగావుండాలి చెల్లీ. మరి బడికి వాడ్ని తీసుకుపోతూండు" అన్నాడు, యింక పోయిన తల్లిమాట దిగమింగుతూ. ఇంతమందీ వూరడిస్తున్నా ఆ వేళకిమటుకు లలితకి అన్నం, నీళ్లు ఎక్కలేదు. రాత్రి పలవరింతలన్నీ అమ్మమీదే... ఆండాళు ఖంగారుపడి లలితని తన ఒళ్లో పడుకోబెట్టుకుంది. ఆ రాత్రి ఎలా గడిచిందో ఆ భగవానుడికే ఎరుక...

తల్లిపోయినమర్నాడు పెద్దమరిది చిన్నమరిది మెడ్రాసునుంచి, గుంటూరునుంచి దిగారు. వాళ్లు వచ్చి చేయగల్గింది లేదుకాని ఏదో తృప్తికోసంమాత్రమే వచ్చిన చుట్టాలతో సహా పదిరోజులదాకా ఆండాళు ఎడాతెరిపిలేకుండా నడుంకట్టి పనిచేసింది. వచ్చినవాళ్లు వెళ్ళింతరువాత విశ్రాంతిగా నాల్గురోజులు గదిలో మంచంమీదనుంచి లేవలేదు. వంటచేసేమనిషి పనిమనిషివున్నా కూడా మరోకుర్రాణ్ణి బుజ్జిగాడికోసం కావాలని నూకాలుతో చెప్పింది. చెప్పిందే తడవుగా సాయంత్రం నూకాలు కుర్రాడ్ని చెయ్యట్టుకుని ఎదట నిలబెట్టింది. కుర్రాడ్ని ఓమారు ఎగాదిగా చూసి "పేరేమిట్రా కుర్రాడా?..." అని అడిగింది. బెదురుగా చూస్తూ "భీముడంటారండి" అన్నాడు. "భీ...ము...డా!...సరిపోయింది. పేరైతే బాగుందికాని, చంటిపిల్లాడ్ని జాగ్రత్తగా ఆడించి కాస్తంత బజారు పని చేయగలవురా" అని అడిగింది వ్యంగ్యంగా. కుర్రాడు బొటకనవేలు నేలకు రాస్తూ ఏం చెప్పాలో తెలియక తల గోక్కున్నాడు. నూకాలు నవ్వాపుకుంటూ "ఏటోనండమ్మా, పిల్లోడు గట్టిగా ఏటేవా అంటారేమోని బయపడుతున్నోడండి. అయినా అంతా మీసిత్తం. డబ్బులయి ఆలమ్మ లిమిటంగా అమ్మగోరితో మాటాడతానని సెప్పమన్నదండి" అంది. తరవాత కుర్రాడ్ని గదమాయిస్తూ "అరేయి, మీ అమ్మా నువ్వూ ఆలోచించుకొని రేపట్నుంటి పనిలోకి రారా" అని తన పనిలో నిమగ్నమయింది. కుర్రాడు ఓసారి యిల్లంతా కలయచూసి భయంగా "యెల్తానండి" అని వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. ఆండాళు అతన్ని పరిశీలనగా చూసి మనసులో ఏదో నిశ్చయించుకుంది.

మర్నాడు తెల్లవారింది తడవుగా నూకాలు నెత్తిన పత్తిగిన్నె తీసి అంట్లగట్టుమీద పెట్టి కుర్రాడ్ని నూతిలో నీళ్లుతోడి బిందె నింపమని ఆజ్ఞ యిచ్చింది. ఆండాళు బుజ్జిగాడ్ని చంకనేసుకుని "ఓ భీముడూ, నువ్వు నూకాలుకు ఎసిస్టెంటుగా కుదరలేదు తెలుసా!..."అని కుర్రాడ్ని భీముడికి వప్పచెప్పి కాఫీలదగ్గరకెళ్లింది. నూకాలు తిక్కన సహంనీళ్ళు తోడిపోసుకుంటూ "ఏటో యీపనంతా ఎప్పటికికాను ఏయేలకి యింటికెల్లను" అని కష్టంగా గొణుక్కుంది.

## 2

ఆండాళు యింటినంతనీ తన అధీనంలోకి తెచ్చుకుందుకు ఆట్టే కాలం పట్టలేదు. ఇంటి యాజమాన్యం అంతా స్వహస్తాలతో నడుపుతూండటంచేత యిదివరకున్న బద్ధకం శరీరానికున్నా ఆలోచనలో మాత్రం వుండటానికి వీలులేకపోయింది. తెల్లారివదగ్గర్నుంచి రాత్రి పదిగంటలదాకా, అంటే వంటావిడ వంటింటి తాళం అప్పగించేదాకా తనకి విడుపులేదు.

ఆ వేళ వంటావిడ తలపట్టుకునే పనిలోకి వచ్చింది. ఆండాళు "ఎందుకండీ అలా వున్నారు?" అని తీక్షణంగానే ప్రశ్నించింది. ఆ ప్రశ్నలో అధికారం, కోపం కన్పిస్తున్నాయి. కాఫీ కుంపటిదగ్గర చతికిల బడుతూ "నా దరిద్రం అలావుండగా ఈ శరీరస్వాస్థ్యంకూడా సరిలేదు తల్లీ, కాఫీతాగుదామని డబ్బా ఎత్తే సరికి అందులో పొడుం ఎలా అయిపోయిందో

పోయింది. అందుకే కొన్ని ప్రమాదాలని ఎదుర్కొనే ఆత్మబలాన్ని కోల్పోయి జీవితాన్ని విషాదాంతం చేసుకుంది. ఉత్సాహవంతులైన ఆదర్శవాదులని చూపి నవ్వుతుంది. అన్నపూర్ణలాటి స్త్రీలంతా స్వశక్తితో వారి జీవితాలను సుఖవంతం చేసుకోగలరనటం సాహసమే కావచ్చు. కానీ కాలక్రమేణా చిక్కులు తొలగిపోయి అన్నపూర్ణవంటి స్త్రీల జీవితాలు శుభప్రదం కాగలవని ఆశించవచ్చు.


★


## ★ ఏలుబడి ★

తెలీదు. ఆ ముండ అది నా కోడలు ఎలా అయిందో నాకే తెలీదు. ఎంత విడ్డూరం కాకపోతే డబ్బాడు పాడుం నాల్గురోజులలో సరి అనిపిస్తుందిటండీ!" – అని కాఫీ గిన్నె కేసి ఓరగా చూసింది. అండాళు నవ్వుతూ "అవన్నీ చెప్పకండి యిలాటివి, విడ్డూరాలు కాకపోయినా అనుభవించి తీరాల్సిందే" అని బుజ్జిగాడి పాలగ్లాసుతో కొలిచి వేరే అట్టే పెట్టింది. ఆ గ్లాసులో కాఫీ తనకే నని గ్రహించటానికి అట్టేసేపు పట్టలేదు వంటావిడకి. ఇంక యీ కాఫీ తంతు సమంగానే నడిచిందని లేవబోతూండగా మామగారు కాఫీగ్లాసుతో ప్రత్యక్షమయారు. "ఏమిటి" అన్నట్టు చూసింది కోడలు. "అమ్మాయి! రేపట్నుంచి యీ కాఫీలో పాలు, పంచదార కొంచెం హెచ్చించి డికాక్షన్ తగ్గించమ్మా, ఏమిటో...యీ కాఫీ మానాలని అనుకున్నా మానలేను" అని గ్లాసు క్రింద పెట్టాడు. వంటావిడ గబగబా అయ్యగారి గ్లాసులో కాఫీ ఆయన కోరిక ప్రకారం పాలు పంచదార వేసి అందించింది.

మధ్యాహ్నం భోజనాలదగ్గిర బుజ్జిగాడి ఏడుపు, లలిత పెంకితనం అండాళుకి భరించశక్యం కుండా ఉంది. కోపంతో మొహం కందగడ్డవుతోంది. "అమ్మ లలితా!... నువ్వు కొంచెం పెంకితనం మానాలి కానీ చారులో కొత్తిమీరి ఎందుకు వేయలేదని అంత మురాం చేస్తే ఎలాగమ్మా..." అని మాత్రం అనగలిగింది. వంటావిడ ఒకసారి ముక్కు ఎగబీల్చి "యింతకీ ఆ కరివేపాకు అమ్మేది రాకపోతే ఏం చేస్తుందమ్మా ఒదినా? రేపు యివాల్టిది కూడా కలిపి పెద్దకట్ట పుడికించి అట్టే పెడతా" అని సముదాయించింది. లలిత కంచం ముందుకు తోసేసి వెళ్లి గదిలో మంచం మీద బోర్లపడి వెక్కి వెక్కి ఏడ్వ ప్రారంభించింది. అండాళ్లు నిర్ఘాంతపోయి లలిత వెళ్ళినవైపు చూస్తూవుండిపోయింది. "ఇలాటివన్నీ ఆ తల్లే భరించాలి కాని, యీ పైన కొట్టినా, మందలించినా ఒదినగారి హాయాం అంటా"రని వంటావిడ చారు గిన్నె తీసికెళ్ళింది.

అండాళు బుజ్జిగాడ్ని కూడా మర్చిపోయి అలానే ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. గదిలో తన భర్త మాటలు, లలిత గొంతు అస్పష్టంగా వినబడ్డాయి. ఇంతలోనూ రంగారావు ప్లీడరు దుస్తులతో లేచి వచ్చి "ఏయి, కొస్త దాన్ని సముదాయించి ఏదో నచ్చచెప్పరూ" అని అండాళు మొహంలోకి చూశాడు. అండాళు బుజ్జిని చంక వేసుకుని "ఆ చెప్పేదేదో మీరే చెప్పి చూడండి, నేవేగా పెదాన్ని" అంటూ నీళ్ళతో పిల్లాడి చెయ్యి కడగటానికి వెళ్లింది. లలిత చెయ్యి బలవంతంగా పట్టుకుని తల నిమురుతూ "ఒదిన ఏదైనా అన్నా





వామనగుంటలు ఫొటో: ఎస్. రామకృష్ణ.

# ★ ఏలుబడి ★


నాతో చెప్పాలి గాని, నువ్వు కోపగించుకుంటే ఎలాగ" అన్నాడు. వంటావిడ వంటింట్లోంచి యివతలకొచ్చి "బాబుగారూ!......నన్నడగండి చెపుతాను, యిందులో ఎవరి తప్పూ లేదు. చారులో కొత్తిమిరి వేయకపోవటం నా తప్పు. లేకపోవటం ఆ అమ్మి తప్పు" అని లలితకేసి ఈర్ష్యగా చూసింది - అదంతా తనమీద పెట్టుకుని కోడలుతో మంచిగా ఉందా మన్న భావనతో.

లలిత వెక్కుతూ "లేదు అన్నాయి! అమ్మ వాకిష్టమని రోజూ చారులో కొత్తిమిరి అట్టే పెట్టేదికదా...అమ్మ లేకుండా చూసి ఈ ముసలావిడ, ఒదిన నన్నెందుకు ఏడ్పించాలి? అమ్మ వుంటే......" అని ఏడ్పు అందుకుంది.

నిజంగా అన్నగారి గొంతులో ఏదో అడ్డుకుని మాట పెగలనీయలేదు. ఒక్కసారి పదేళ్ల పిల్లని బుజాన వేసుకుని వీపు తట్టుతూ "లల్లీ!...యింకెప్పుడూ అలాటి లోటు రానీదు ఒదిన. నువ్వు అమ్మని గురించి ఏమీ అనబోకమ్మా...వినలేను" అంటూ లలితని నిద్రపుచ్చాడు. తరవాత కోద్దుకు పోతూ "ఒసేయి, నేను చెప్పే విషయం కొంకపోయినా చెప్పవలసివచ్చింది. చూడు దానికి ఏవిధమైన అన్యాయం జరగకూడదని చెప్తున్నా..." అని యింక గుటకతోనే పూర్తి చేయగల్గాడు. అందాలు బాగా అతనికేసి చూసి "నావల్ల యిక ముందు రాదని దృఢంగా నమ్మండి, నేను ఈ యింట్లో ఏ ప్రాణీ కష్టం లేకుండా వుండాలనే ప్రయత్నిస్తా..." అని ఆపేసింది...

[ఇంకా ఉంది]

★



వనితాలోకం

# ఏలుబడి

(పెద్దకథ)

జి. పార్వతి

(గత సంచిక తరువాయి)

## 3

అత్తగారి సంవత్సరీకాలకని అన్ని వస్తువులు సిద్ధం చేసి బ్రాహ్మలకి కూడా సరైన సమాధానాలు చెప్పింది. శర్మ గారి అప్పచెల్లెళ్లిద్దరూ పెట్టెలతోను చేతి సంచీలతోను హాజరైనారు. యిల్లంతా ఒక విధమైన హడావడిగానే వుంది. లలితకి యింట్లో అందర్నీ చూసేసరికి స్కూలుకి పోబుద్ధిపుట్టలేదు. పొద్దునే ఒదినె చేత బిగుతుగా జడేయించుకుని సిల్కు పూలపరికిణీ వాయిలు జాకెట్టు తొడుక్కుని యింటికి వచ్చినఅత్త చిన్నకూతురు జానకి, చిన్న పాపతోను మేడమీద కెళ్లింది. యింక బొమ్మల పెళ్లిళ్లు, గచ్చకాయలకి లోటేమిటి?... ఒదిన మూడురోజులు హడావడిలో బుజ్జిగాడి మాటగాని లలిత మాటకాని అంత పట్టించుకునేందుకు వీలుకాలేదు. బుజ్జికి కొంచెం మాటలు, అన్నీ తినాలని ఆసక్తి కూడా వచ్చిందిగా!...యింక అమ్మ చూడకుండా యిష్టమొచ్చినట్టు తినేసరికి మర్నాడు ఒళ్లు తెలీని జ్వరం ప్రాప్తమయింది. లలిత బిత్తర చూపులతో అన్నయ్య దగ్గిరకెళ్ళి "అన్నాయ్, బుజ్జికి జ్వరంగా వుందిట డాక్టరుని రమ్మని చెప్పమంది ఒదిన" అని అంది...రంగారావు వున్నపాటున గదిలోకెళ్లి తొంగి చూశాడు. పెళ్లాం చెంగుతో విసురుతూ బుజ్జిగాడి మూల్గుకూడా వినపట్టుగా లలిత మేనత్తలతో సంభాషిస్తోంది. "ఏమే బుజ్జికి జర్వం వచ్చిందిట నాకు తెలిదే?..."అని ప్రశ్నార్థకంగా చూశాడు. అండాళు పమిట పైకి తీసుకుని "నేను మడిగా వుండటం మూలాన లలిత, వీడు ఏంతిన్నాడో ఏమో చూడలేదు. యింతటితో బయటపడితే చాలు భగవంతుడా" అని బుజ్జి కేసి అమాయికంగా చూసింది. డాక్టరుగారు చెయ్యిచూసి అజీర్ణం అని మందు రాసిచ్చారు. యింట్లో వున్న వాళ్ళందరూ ఇంక ప్రయాణ సన్నాహాలలో పడ్డారు.

లలిత మేనత్త బండెక్కబోతూ లలితని పక్కకి పిలిచి "ఏమే!... ఒదిన నిన్ను కొట్టి, తిట్టకుండా ప్రేమగా చూస్తుందా?" అని సూటిగా ప్రశ్నించింది. లలిత చేయి విదిలించుకుంటూ "నువ్వు జానకినీ, చిన్న పాపని చూసినట్టే చూస్తుంది, అయినా నాకు అన్నీ తెలుసు స్కూలుకి ఎలా పోవాలో బుజ్జితో ఎలా ఆడుకోవాలో..." అని పరిగెత్తి వెళ్లిపోయింది. అత్త నిర్ఘాంతపోయి చూసింది ఎంత వగలాడివే బాబూ, యింతపిల్లకి అంతలేసి మాటలు అనుకుని వీధిలోకి దోవ తీసింది. బండి కదలగానే బుగ్గలు నొక్కుకుంటూ లలిత కేసి చూపెట్టి చెల్లెలికి ఏదో చెప్పింది. బహుశః లలిత గూర్చే నేమో...ఒదిన దిగులుగా కూర్చుని వుంది, సంజవేళ లలితను దగ్గరకిపిల్చి "ఏదీ వొళ్లు చూపనీ, ఏదీ వాపలేదమ్మ ఈ శరీరాలు ఏంకర్మమో గాని" అని ఒళ్ళు తాకి చూసింది. లలితకి ఆ చల్లని చేయి ఎంతో ఆనందాన్ని మాతృసుఖాన్ని యింది. చ్చాయిఒదిన ఒళ్ళోకి వాలిపోయి అత్తకి, తనకిజరిగిన సంభాషణ వెల్లడిచేసింది. ఒదిన ప్రేమపూరితస్వరంతో "నాచెల్లికి లోటురానిస్తా నేమోనని భయపడిందేమో ఆయిల్లాలు. నువ్వే చెప్పు లలితా!...నీకు అమ్మ జ్ఞాపకం రావటం లేదు కాదు? అని ప్రశ్నించింది తనదే జయమన్నట్లు. లలిత మంగళసూత్రాన్ని తోడించి శబ్దం చేస్తూ "అలా అడక్కు ఒదినా,... నువ్వంటే నాకు అమ్మలాగే అన్పిస్తుంది. నాకు మళ్లా అమ్మ జ్ఞాపకంరాదు స్కూల్లో మేష్టారు మందలించితేతప్ప..." అని జవాబిచ్చింది. ఒదిన కళ్లు పెద్దవిచేసి "అయితే మేష్టారు తిడతారేం నిన్ను? వుండు రేపు అన్నయ్యగారితో చెప్పి ఆయన్ని ఏమీ అనొద్దు యికమీదట అని చెప్పిస్తానని" సముదాయించింది.

లలిత ఒకవిధంగా ఆడపడుచు, తనకి దూరం, దగ్గర సంబంధం కలదైనా అండాళు బుజ్జి గాడిపైన పుట్టినపిల్లే నేమో నని అభిప్రాయపడేది. తనకి పుట్టిచని పోయిన పిల్ల బదులాయింపుగా అన్పించేది. కాని లలిత ఎప్పుడూ "అమ్మా!..." అని పిలవకపోయినా మాతృదేవిలా కన్పించేది ఆ అమాయికపు చిన్న హృదయానికి. ఇదంతా ఎవరూ అంత పట్టించుకోపోయినా తప్పులు మాత్రం పట్టి బయట పెడదామని చూస్తారు ...అదేగా లోకం తీరు...

పది రోజుల తరవాత మళ్ళీ యింట్లో పరిస్థితులు చికాకు అయినాయి. మామగారు మూలగదిలో మూల్గుతూ పడివున్నారు. లలిత రొంపదగ్గుతో ఆరాటపడుతోంది. ఇంటికి వచ్చే ధలక్ష్మికి కొదవలేకపోయినా మనసుకి శాంతి మనుష్యులతోనేగా! ..అండాళుకి పురిటిరోజులుకూడా వచ్చాయి. పుట్టింటినుంచి తమ్ముడు పరిగెత్తుకొచ్చాడు. అండాళు పరిస్థితులు వివరించి "యిలా వుందిరా యిల్లు...నన్నేం చేయమంటే అది చేస్తా. ఆయన అధ్యాంతరం లేదు...కాని యిది మూడో కాన్పు కదా... నేను యిక్కడే వుండిపోదామని నిశ్చయించాను" అని ఆపి ఆపి చెప్పింది. తమ్ముడు తలాడించి "నీ కెలా యిష్టమో అదే చెయ్యి అక్కయ్యా, లేకపోతే నీ మరదల్ని అమ్మని పంపుతాను సెలవల్కి" అని సమాధానమిచ్చాడు. అండాళు కంట్లో నీళ్లు మెరిశాయి. నిజంగా తనకి ఈ రెండేళ్లుగా శాంతి లేదు. తను పుటింటికి వెళ్ళి అనుభవం పురిటి పది రోజులతోను తృప్తిపడి వద్దామనుకుంది. కాని, మంగళసూత్రంతో పాటు ఈ సూత్రంకూడా తన కంఠాన్న బిగించుకుంది. లలిత గదిలోకి తొంగి చూసి దగ్గు నాపుకుంటూ ఒదినకొంగు పట్టుకుంది.

# ఏలుబడి ★

ఒదిన క్రిందికి చూసింది. లలిత ఒదిన కళ్ళలోకి చూస్తూ "ఒదినా!... నేనూ నీతో వస్తా అహ అయితేనే నువ్వు వెళ్ళటం... అయినా అమ్మ లేకుండా... నువ్వు కూడా పోతే నేను ఎలా వుండను ఒదినా," అని బావురుమని ఏడ్చింది. ఒదిన లలితని గుండె కదుముకుని "అంతలోకి ఏడ్పు ఎందుకమ్మా... నిన్ను విడిచి నేను వుండగలననే అనుకుంటున్నావా?... లేదు, లేదు నిన్ను విడిచి వెళ్లను గాక వెళ్లను సరేనా?..." అని లలిత కన్నీరు ఒత్తింది.

4

రెండేళ్ళలోనూ లలిత కొంత యింగిత జ్ఞానం తెచ్చుకుంది. అదివరకు వానలో తడిస్తే రొంప చేస్తుందని కూడా తెలిసేది కాదు. పూర్తిగా ఒదిన ఒక కన్ను లలిత మీద ఒక కన్ను బుజ్జిగాడిమీద వేసివుండాల్సిందే..., పండుగలు జరుపుకోడం అదే తొలిసారి. పెద్దమరిది సుబ్బారావూ, చిన్న తను రమణమూర్తి యింట్లోనే వున్నారు. పైగా పెద్దమరిది చదువు పూర్తి కూడా అయిందేమో పెళ్ళి సంబంధాలకికూడా లోటులేదు... దసరా పదిరోజులూ పూజలు జరిపించటానికి శాస్త్రులుగారికి చెప్పారు. లలిత పాళ్లీ జాకొలు, అటుకుల గొలుసు పెట్టుకుని ఒదినకి, అన్నగార్లకి నమస్కరించింది. చిన్నన్నయ్య నవ్వుతూ "లల్లూ! ...నిన్నేమని దీవించనే?... తప్పడ ముక్కూ, చింతాకుల్లాంటి కళ్లు పొట్టిగా, నల్లగా లావుగా వుండే మొగుడు రావాలనా?..." అని నవ్వాడు. ఒదిన వాళ్లు పగలబడి నవ్వేసరికి లలిత కొప్పు నేలకి కొట్టి ఏడ్పు ప్రారంభించింది. ముసలాయన నవ్వుతూ "తల్లీ!... చిన్న ఒదిన వచ్చిన తరువాతే, నా మొగుడు వస్తాడని చెప్పవే వాడి పెళ్లాం ఎంత అప్సరసో చూద్దువుగాని..." అని లలితని దగ్గరకి తీసుకున్నాడు. ఈ మాటకి అందరూ తాళం వేసి మేళంకట్టారు.

పండుగలకి బట్టలూ, వస్తువులూ సిద్ధమయాయి. లలితకి యిప్పుడు కొత్తగా




ఇరాస్మిక్ కంపెని లిమిటెడ్, లండన్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది. CPH. 10-X50 TL

పుట్టిన అన్నగారి కూతురు ఒక ఆట బొమ్మలా వుంది. పాలివ్వటం నీళ్లుపోయటం తప్పించి తను రెండు కాళ్లను దగ్గరికిచేర్చి చేతులు వెనక్కి విరిచి నేలకు ఆనించి, "ఒదినా...ఒక్కసారి కాంతని పడుకో పెట్టవూ..." అని దీనంగా అడిగేది. ఒదిన నవ్వుతూ "అబ్బ, ఏం పరదాయే తల్లీ, నీకు గంపెడు పిల్లలు కావాలని దీవిస్తున్నా అప్పుడు పోతుంది నీ భ్రమ" అని వేళాకోళాలాడేది. చిన్నన్నయ్య ఆ యిద్దరికీ ఫొటోలు కూడా పావిట్లో వ్రేలాడతీసి గట్టాడు.

లలిత గబగబా తండ్రిదగ్గరకి పరిగెత్తి "పండుగపూటా నువ్వు కొత్తబట్టలు కట్టుకోవాలిగాని ఈ ముడతలపంచ ఏమిటి నాన్నా..."అని అడిగింది. తండ్రి బంగారు తల్లిని ఒళ్ళంతా ఒకసారి ముద్దెట్టుకుని "పండుగ మీరు చేసుకుంటూంటే చూడ్డమే నాకన్నులపండుగ...అవును కానీ పొద్దుట లేచి కాఫీలకి ఒదినదగ్గర కూమని సాయం చేయకూడదమ్మా?...నీకూ కొంత చేతవుంది" అని కన్నతల్లి మొహంలోకి చూశాడు. లలిత తండ్రిబుజాన ఆనుకుని అవును నాన్నా..., ఆమాట నాకు ఎవరూ చెప్పలేదు. మా క్లాసులో గీతతనే వాళ్లింట్లో కాఫీలు కల్పుతుందిట. మరి వాళ్ళింట్లో నౌఖర్లు లేరు, తరువాత మన ఒదిన నన్ను ఏపనీ చేయనీదాయె" అని తనతప్పు సవరించుకుందుకు ప్రయత్నించింది. నవ్వుతూ "అదా సంగతి, పోనీ రేపట్నుంచి చేసి చూడు" అని వీపుతట్టి గదిలోంచి అవతలకి వదిలాడు. లలిత వసారాలోని స్తంభాన్నానుకుని సన్నగా పడుతున్న చినుకుని పరిశీలనగా పరాకుగా పరికిస్తోంది. పెద్దన్నయ్య, చిన్నన్నయ్య ఏదో వుద్యోగ విషయాలు మాట్లాడుతూ లలితను చూసి ఆశ్చర్యపోయారు. లలిత వాళ్ళని గమనించనేలేదు. పెద్దన్నయ్య గడ్డం పట్టుకుని పైకెత్తి "లలితా!...అలా వున్నావేం?... ఒంట్లో బాగుందా?" అని ప్రశ్నలవర్షం కురిపించాడు. చిన్నన్నయ్య సమాధానం వినకుండానే లలిత చెవులో సినిమా సంగతిచెప్పి నవ్వించాడు. ఒక్కసారి పెద్దన్నయ్య, చిన్నన్నయ్య ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు. పెద్దన్నయ్య జేబులోని అయిదురూపాయలనోటుతీసి లలితకు పెట్లో పెట్టి మూసేసి "జాగ్రత్త... పిచ్చిపిల్లా..." అని నవ్వాడు. లలిత చేతిలో నోటుతీసి అన్నయ్య జేబులో పెడుతూ "మరయితే యివాళ సినిమా డబ్బు నా చేతి మీదుగా నడవాలి" అని కిలకిలా నవ్వింది: అదేగా అన్నగార్ల వాంఛ...

ఒదినని ఎంత బతిమిలాడినా రానని ధాటిగా చెప్పింది. పెద్దన్నయ్య దేనికైనా సమ్మతమే......మామగారు లలితని పిలిచి "అమ్మా!...ఒదినని తీసికెళ్ళాలిసుమా..., పాపం, అది ఒకర్తి యింట్లో వుండటం బాగుండదు నేను యివాళ పేకాట మానేస్తున్నానని చెప్పు" అని కబురంపాడు. కోడలు వచ్చి ఆరు, ఏడు ఏళ్లు గడిచినా ఎప్పుడూ కోడలితో ముఖతా మాట్లాడింది లేదు. నౌఖర్లు, కొడుకులు వుండగా అంత అవుసరం కన్పించలేదు కూడాను. ఇవాళ అప్రయత్నంగా కోడలు గదిలోకి వెళ్ళి కోడలితో వెళ్తేగాని వీల్లేదని వెల్లడించారు. కోడలు నేలచూపులతో సమాధానమిచ్చింది. లలిత ఒదిన చుట్టూ తిరిగి "అయిందా ఒదినా?...నా మాటమీద నమ్మకం లేదు నీకు. నా డబ్బుతో చూపెడతానని చెప్తూంటే వినవేంటి నువ్వు!..." అని హేళనగా చూసింది. అందరూ కొత్త బట్టలతో గుర్రంబండీ ఎక్కారు. ఆ వేళ సినిమా చాలా రసవత్తరంగా అన్పించింది. చాలా బాగున్నారు కూడా అందులోని పాత్రధారులు...

## 5

రాజమండ్రినుంచి ప్రసాదరావుగారు తమ ద్వితీయ పుత్రికను పెండ్లిచూపులు చూసుకోనవలసిందిగా వుత్తరం రాశారు. రంగారావు ఆ కార్డుని తీసికెళ్లి తండ్రిచేతికిచ్చాడు తిన్నగా. కళ్లజోడు పెట్టుకుని కార్డు రెండు పెడలు చదివి "పిల్లని చూసేందుకు వెళ్లమని చెప్పు వాడితో. వాడికెలా కావాలో అలాగే కానియ్యండి యీ విషయంలో యిష్టాయిష్టాలు అవసరం లేదురా" అని ఆ కార్డుని పుస్తకంకింద వుంచి వెళ్ళిపోయారు.

సుబ్బారావు సూటు బూటు పోకుగా వేసుకుని లలితని అడిగాడు "ఏమే లల్లూ నన్ను వరిస్తుందా పిల్ల?..." అని. లలిత కొంగు సర్దుతూ పెద్ద ఏదో తెలుసున్నదానిలా "అందమైన మొగాడివి నువ్వేరా చిన్నన్నాయి" అని వుక్రోసింది అన్నగార్ని. అండాళు నవ్వుతూ "నీలాగే అందరూ చేసుకునేవాళ్ళకిమల్లే బయల్దేరి లేని వంకలు డొంకలు ఎంచి ఆర్థాలు తీస్తారు" అని అంది. "ఒదినా!...పిల్లని చేసుకుందామనే బయల్దేరుతాం, కాని ఆ పిల్ల మేము హృదయంలో లిఖించుకున్న కల్పనమూర్తి కాకపోగా ఏదో దురూహ్యంగా కన్పిస్తే మరేం చేయాలి?..." అని నవ్వాడు. ఏమైనా కానియ్యండి అండాళు ఈ సంబంధంగురించి ఏమీ తెలి




# ★ ఏలుబడి ★

యాకపోయినా వచ్చే పిల్ల మాత్రం తనలా ఒక స్థిరమైన, బలమైన స్థానం ఏర్పరచుకుని నాటుకుపోవాలని వూహించింది. సుబ్బారావు అన్నగారితో సహా పెండ్లిచూపులకి వెళ్ళాడు. శర్మగారు ఏ మాత్రం చలించలేదు. తన పనేదో తనదే. ఆయన ఒక సాధువు. లలిత ఏదో కొత్త మార్పు రాబోతోన్నట్టు "ఒదినా, నేను స్కూలుకుపోను" అని అంది. బుజ్జిగాడు ముక్కుని కొంగు చీమిడి వంతా పమిటికి తుడిచిపారేశాడు. మంచం మీంచి దిగలేక మంచంమీద వుండలేక కాంత ఏడుస్తోంది.

"అబ్బ, వుండరా మరీ దారుణంగావుంది నీ పని" అని పటపటా కొరికింది పళ్ళు. ఎప్పుడూ లేని ఒదినగారి కోపం చూసేసరికి లలిత బేలబేలుపడింది. పరికిణీ దులుపుకుని పుస్తకాలతో స్కూలుకు బయల్దేరింది. నిజానికి పెండ్లిచూపులకు వెళ్ళినంత మాత్రాన పెళ్ళిఅవుతుందని నమ్మకమేమిటి?

...అదికాదు అండాళుకి లోలోపల తెలియని తపాను మరోరకమైనది. ఏదో ఒక పిల్ల వచ్చిందనుకుంటే పెళ్ళయి యింటికి తనలాగే రాబోతోంది. ఆ క్షణం ఎప్పుడో ఒకప్పుడు వచ్చితీరుతుంది. తనలాగే తన అత్తగారుకూడా పెద్దకోడలు వచ్చేప్పుడు ఆలోచించిందా?...లేదే...పెద్దకోడలు వచ్చే రోజు యిల్లంతా అల్లంకరించి అంతా సుగంధద్రవ్యపు సువాసనలతో నింపిందే... పైగా ఆరోజు వల్లరు మనుష్యులుకూడా సునాయాసంగా లోపలికి తెలేని రెండు పందిరి పట్టిమంచాల్ని ఆవిడ గదిలోంచి తన గదిలో పెట్టించింది. ఆ వేళ తనకి బాగా జ్ఞాపకంవుంది పూలజడ కుదుతూ చెవిలో అంది. "అమ్మాయి,...నా తరువాత నువ్వు మళ్ళా అంతదానివి కావాలి. నాతో పనిలోను మాటలోను కలసిపోవాలమ్మ అప్పుడే యీ యింటికి కాంతి" తనకి నిజంగా ఒళ్ళు జలదరించింది. తెలీకుండా చీర కన్నీటితో తడిసింది. అత్తగారు, తనూ తల్లీ కూతుళ్ళకన్నా ఎక్కువ సన్నిహితంగా వుండేవారు. మళ్ళా అత్తగారు పోయినా నాలేళ్ళనుంచీ యింట్లో ఎవరిమననూ నొచ్చనీయకుండా యింటిని అతి శాంతియుతంగా నడిపిందే...

## 6

వంటావిడ మళ్ళీ కడుపునొప్పి వంకతో సెలవు తీసుకుంది. వంటంతా అండాళు తన స్వహస్తాలతోనే మొదలెట్టింది. లలిత కుంపటివిసరటంతోనే ఒదినగారికి సహాయం చేస్తోన్నట్టు వూహించింది. సుబ్బారావు పెండ్లిచూపుల తరువాత ఆ దుస్తుల్ని విడిచి పంచ, చొక్కాతో వంటింట్లోకి వచ్చాడు. స్నానానికి అనుకుని నుంచున్న మరిదిని చూసేసరికి అండాళు ఆశ్చర్యపోయింది. పోపువాసన అక్కడున్న వాళ్ళందర్నీ వుక్కిరిబిక్కిరి చేసింది. "ఇవాళ వంటావిడ లీవు తీసుకుందేమిటమ్మా!..." అని అడిగాడు పక్కనున్న కిటికీలో కూర్చుంటూ. "ఆడవాళ్ళకి వంట చేయటంలో ఎబ్బెట్టు ఏముంది?...అసలు ఆవిడ్ని మాన్పించి నేను చేయాలనుకుంటే మీ నాన్నగారు, అన్నయ్య ఒప్పుకోరు కాని నా చేతుల్తో ఏది పెట్టినా నాకు తృప్తిగా వుంటుంది" అని అంది తన ధోరణిలో. "ఒల్లూకూడా పనిలో దిగిందే ఏమి నీకు ఒదిన ఎంతజీతం యిస్తోంది?" అని అడిగాడు వేళాకోళంగా. లలిత మొహం చిట్లించి "ఆ జీతాలూ, బత్తేలూ మా చిన్నఒదినకేగాని నాకెందుకు?..." అని అంది కోపంగా.

అండాళు అదిరిపడి "యింతకీ పిల్ల ఎలా వుంది, ఏమిటి?" అని అడిగింది మరిదిని. "అంతా ఒక నాటకం ఒదినా,...గదిలో కుర్చీలూ బల్లలూ బలే షోకుగా వున్నాయి పిల్లని తెచ్చారు, పాడించారు కాని పిల్ల తండ్రికి మాత్రం చెయ్యి వంకర. పిల్లకి కూడా వుందేమో చూడమన్నాడు. అన్నాయి నా చెవిలో. సరే.....పిల్లని చూశాము ఆ పై సంగతులు వుత్తరం రూపంలో తేలగలవని జవాబిచ్చాడు అన్నయ్య" అని పెద్దగా నవ్వాడు. లలిత, అండాళు కూడా నవ్వారు. లలిత ఏదో వినాలన్న ఆసక్తితో అన్నగారి పక్కకి చేరింది. అండాళు నవ్వు నాపుకుని "పిల్ల తండ్రి వంకరలన్నీ లెక్క పెట్టడంలో పిల్లని మరచలేదుకదా!...ఆ అన్నగారి తమ్ముడివే నువ్వు—ఏమిటో, ఆ పెళ్ళివిషయం నువ్వూ ఆయనా నిశ్చయించుకుని ఆ వెరి బ్రాహ్మడికి జవాబు రాయండి" అని సలహా యిచ్చింది.

రాత్రి తండ్రి యిద్దరు కొడుకుల్నీ పిలిచి సంగతి తెల్సుకున్నారు. సుబ్బారావుని నచ్చిందీ లేనిదీ ఒక్క ముక్కలో చెప్పమన్నాడు అన్నగారు. గొంతుక సవరించుకుని "ఎఫ్ ఏ. ప్యాసైన పిల్లని కొంచెం సందేహంగా వుందిరా" అని అన్నాడు. రంగారావు, శర్మగారు వికటంగానవ్వారు. శర్మగారు కొంత తమాయించుకుని మనింటికొచ్చి మనతో అలవాటుపడితే తప్పకుండా కలుస్తుంది మనతో. అదంతా కల్ల మాట. అయినా నా పెద్దకోడలున్నంతమటుకు అలాటివి రానేరావు" అని పెద్దకొడుకుకేసి తృప్తిగా చూశారు.

తండ్రిమాటకి అడ్డువచ్చి రంగారావు "నీకు పిల్లనచ్చి చేసుకోవాల్నంటే యింక దానికి అడ్డులేదు. నా పెళ్ళాం చదువుకోకపోటంవల్ల అణగివుందన్నా, చదువుకుని తెలివి లేటలుంటే దానికన్నా బాగా మసులుకోవచ్చుగా..." అని తమ్ముడికి నచ్చచెప్పాడు. ఏది ఎలావున్నా యీ సంబంధం నిశ్చయించాలని యిష్టం పుట్టింది రంగారావుకి. ఆ మర్నాడు పెళ్ళికూతురు తండ్రికి కబురు వెళ్ళిందనటానికి సందేహం లేదు. కాకపోతే శర్మగారి కుటుంబానికి పెద్దపేరు, ప్రఖ్యాతి వున్నాయి కాబట్టి నాల్గు సంబంధాలు మాని కాదనటానికి బాగున్న విషయంలా తోదలేదు. ప్రసాదరావుగార్ని గురించి తెలుసున్నవాళ్ళు మంచిగా నే చెప్పటంచేత పిల్ల చదువుకున్నదైనా దానంతట అదే కలిసిపోతుందని వూహించాడు రంగారావు. [ఇంకా వుంది]




తెనుగుజిల్లాలకు. నైజామునకు ఏజంట్లు:
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ, సికింద్రాబాదు.

వనితాలోకం

# పలుబడి

(పెద్దకథ)

జి. పార్వతి

## 7

సుబ్బారావు పెండ్లి వైభవంగానే జరిగింది. మొగపెళ్లివారి తరఫున అండాళులాటి సాధ్వి వున్నది కాబట్టి పేచీలు రాకుండా కొనియాడతగిందిగా అయింది. పెళ్లికూతురు విశాలాక్షి విశాల నేత్రాలతో మొగపెళ్ళివారిల్లు కలయ చూసింది. రైలెక్కేంతవరకూ చాలా బాధ పడింది. ఆచార ప్రకారం తనతో వచ్చిన పిన్నతల్లినీ, తన ప్రియస్నేహితురాలు, మామయ్యకూతురూ ఐన పద్మను చూసేసరికి ఏమంత బాధనిపించలేదు.

విందుభోజనం ఆరగించిన ముత్తైదువలందరూ హాలులో పరచిన పెద్ద తివాసీ మీద ఆసీనులయ్యారు. లలిత ఒక్కొక్కరికీ తమలపాకులూ, వక్కపొడీ అందించింది. అండాళు తన తోటికోడలు పక్కగా చోటుచేసుకు కూర్చుని "ఒక పాట పాడి వినిపించాలి సుమా..." అని సభాసదులతో "మా తోటికోడలు బాగా పాడుతుందిట మీరంతా వినదల్చుకుంటే యిదే సమయం" అని నవ్వింది. విశాల వొళ్ళోకి చేతులు తీసుకుని తల అడ్డంగా ఆడించింది పాడటం యిష్టంలేనట్టు. పెళ్లికూతురు తరఫున పద్మ "పాటలు రావని చెప్పనుగాని, వాళ్ల అక్కయ్యతో గాని పాడలేదు విశాల" అని జవాబిచ్చింది. అండాళు ఖంగారుగా లేచి "మీరంతా యిలా వుక్కలో నానిపోతున్నారే... వుండండి విసనకర్రలు తెప్పిస్తా"నని లేచి వెళ్ళింది. విసనకర్రలు చేతిలో ఆడుతున్నా అందరూ ఎవరి సంభాషణ వాళ్లు ప్రారంభించారు.

ఎదురింటి డాక్టరుగారి పెళ్ళాం పక్కావిడ చెవిలో "పెద్దకోడలు మాటకూడా కాదని ఎలా వూరుకుందో చూశారా?... పైగా చదువుకున్నదిట, యింక పట్టపగ్గాలుండవు" అని బుగ్గని వేలేసుకుంది. ఇంజనీరుగారి భార్య జానకమ్మ లేచి పెళ్లికూతురు చేతిలో రవికలగుడ్డ పెట్టి కూర్చున్న వాళ్లకేసి చూస్తూ "నేను ఈ పెద్దావిడ వచ్చినప్పుడు పేరంటానికి వచ్చాను. కాని ఆ అత్తగారు పోయినా ఏ లోటుపాట్లూ రానీయకుండా ఈ యింటిని ఏలిందంటే అండాళు ఎలాటిదో ఆలోచించండి" అని "అలాటి కోడలుంటే ఏ యిల్లు కాంతిగా వుండదు?"...అని పెళ్లికూతురికేసి ఓరగా చూసి "నే వెళ్ళొస్తానమ్మ అండాళు..." అని చెయ్యి పట్టుకుని గుమ్మందాకా తీసికెళ్లింది. ముత్తానికి మరోక గంటకల్లా పేరంటాళ్ళంతా ఎవరి దార్ని వాళ్లు వెళ్ళిపోయారు. విశాల తన గదిలో స్థిరపడింది. లలిత పెద్ద ఒదినగార్ని సందేహం ఆపుకోలేక అడిగింది. "ఏం ఒదినా...మరి నువ్వూ ఒదినవే ఆ పెళ్ళికూతురూ ఒదినే మరి అవిడ్ని ఎలా పిలవను?..." అని అడిగింది పెద్ద చిక్కు ప్రశ్నకి జవాబు తెలీనట్లు. ఒదిన నవ్వి ముంగురుల్ని సవరిస్తూ "చిన్నొదినా!...అని పిలు. అలానే పిలవాలి కాలాగ అది చిన్నన్నయ్య పెళ్ళాంగా నీకు..." అని జవాబిచ్చింది. అండాళు అనుకున్నట్టు తను ఇప్పుడు అత్తగారిస్థానే వున్నా తనకి అత్తగారు చేసిన విధులన్నీ నడవాలని వూహించింది. ఆ సాయంత్రం భర్తని పక్కకి పిలిచి "రేపు యిద్దరు కూలివాళ్ళని రమ్మనండి ఆ పందిరి పట్టి మంచాలు దాని గదిలో వెయ్యాలి" అని అంది. రంగారావు సందేహంగా "వున్నదేదో వుండకూడదూ... కావలిస్తే మరో రెండు కొత్తవే కొనొచ్చు"అని అన్నాడు.

"అలా వీల్లేదు. అత్తగారి తరువాత నాకైనప్పుడు అవి వాళ్ళ కెందుకు కాకూడదు?...యిది తెలిస్తే ఆ పిల్ల చాలా బాధపడుతుంది. అయినా యీ యింట్లో వుంటే ప్రతి వస్తువు మనతో సమానభాగం తక్కిన యిద్దరికీ వుండాల్సిందే!..." అని తీర్పు చెప్పింది. రంగారావు గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాడు.

ఆ మర్నాడు రెండు మంచాలూ చిన్నతని గదిలో పెట్టారు. చిన్న తను ఒదినగారితో అలాటి పిచ్చిపన్లు చేయొద్దని తను మేడమీదిగదిలో వుంటాననీ చెప్పాడు. అండాళు ఏమీ చెప్పలేకపోయింది. మేడమీది రెండు గదులూ ఖాళీగా వున్నా చదువుకునే రోజుల్లో సుబ్బారావు, రమణమూర్తి ఒక గదిలో వుంటూండేవారు. మరోక గదిలో విరిగిన మంచాలూ పనికిరాని పుస్తకాలూ అవీ వున్నాయి. కాని సుబ్బారావు చదువైన తరువాత మేడమీదే ఎక్కువగా వుంటున్నాడు. అండాళు చాలా చిన్నబోయింది. తను మధ్యగది తీసుకుని ప్రక్కనవున్న వేరోక గదిలోను తన తోటికోడళ్లుంటారని వూహించింది. సుబ్బారావు ఈమాట అనటంతో తన మరిది, పెళ్లాం రావటంతో మారుతున్నాడేమో నని బాధపడింది.

"అలాగేనోయి, నీ కెలా వీలో అలాగే కానియ్యి. రేపు రెండు కొత్తమంచాలు తెప్పించి మేడమీద గదిలో వేయిస్తాను" అని సర్దుకుంది. రంగారావు అంతా వింటూనే గుటకలు మింగుతూ సమాధానం కూడా చెప్పలేకపోయాడు.

విశాల గదిలో మంచంమీద కూర్చుని చదువుతోన్న నవల మూసిపెట్టి గుమ్మంలోంచే అందర్నీ తిలకించింది. బుజ్జిగాడు పిన్నతల్లి కేసి చూస్తూ నుంచుండిపోయాడు. మొదటిసారిగా విశాల పిల్లాడ్ని చేతిలోకి తీసుకుని "నీ పేరేమిటో చెప్పు నాకు..." అని అడిగింది. బుజ్జి చేతుల్ని విదిలించుకుంటూ" "అమ్మదగ్గిరికి పోతా" అని అన్నాడు. విశాల పిల్లాడ్ని వాకిట్లోకి వదిలి మళ్ళా తన గదిలో కూర్చుండిపోయింది.

# ★ ఏలుబడి ★

## 8

సుబ్బారావు తనస్థానం మేడమీద వీర్పరచుకున్నాడు. విశాల వయ్యారంగా మెట్లు ఎక్కుతూ దిగుతూ రాణి వాసాన్ని అనుభవిస్తోంది. రెండుపూటలూ భోజనానికి వస్తుంది కిందికి. ఆ సమయానికి బుజ్జిగాడు కాని, కాంతగాని అక్కడుంటే వాళ్ళని ఒకసారి ముద్దెట్టుకుని వెళుతుంది. పదిరోజులతరువాత తోటికోడలుతో ఒక అరగంటసేపుమాత్రం మాట్లాడింది. అండాళు భోజనాలు పనులు ముగించుకుని తప్పటడుగులతో తనదగ్గరకి వస్తోన్న కాంతని చూస్తూ ఆనందిస్తోంది. విశాల రావటంతో రమ్మని నవ్వింది. విశాల పక్కగా కూర్చుని పమిటను వేలుకు మెలివేస్తూ ఏదో చెప్ప బోయింది. ఇంతలో అండాళు తనే కల్పించుకుని "మీవాళ్ళదగ్గర్నుంచి వుత్తరం వచ్చిందా?..." అని అడిగింది. విశాల జవాబుగా "వచ్చింది ... కాని మా అత్త కూతురు పెండ్లి అవుతుందిట నన్ను రమ్మని రాశారు. మీ మరిది ఏదో వుద్యోగానికి అప్లై చేశారుట, దానివిషయం తేలందే వెళ్ళడానికి సందేహిస్తున్నా అక్కయ్యా! ..." అని అంది. అండాళు తనకావిషయం తెలీనట్లు ధోరణిమార్చి "మీరు మీదికిటికీకి చిన్న తెర కట్టుకుంటే బాగుంటుందమ్మా దుమ్ము అది చేరదు" అంది. విశాల "ఔ"నన్నట్టు తల వూపింది. ఏది ఎలా వున్నా అండాళు ఆలోచనలే వేరు. తనకి తెలీనివిషయం, యిష్టంలేని విషయం ఎదటి వాళ్ళు మాటాడితే ధోరణిమార్చి మాట్లాడు తుంది. ఆ నేర్పు అందరికీ వుండదను కుంటా!...

లలిత నూని దువ్వెన తెచ్చుకుని పెద్ద ఒదినగారిని జడ వేయమంది. విశాల దువ్వెన అందుకుని "నే వేస్తానమ్మ లలితా..." అని అంది. అండాళు నవ్వు తూనే "చిన్న ఒదిన వేస్తుందిట వేయిం చుకో" అని అంది. ఇంతలో సుబ్బా రావు వచ్చి "ఇవాళ చిన్న ఒదిన కాఫీ కల్పుతుందే లల్లూ...మీరంతా చూస్తూం డండి" అని అన్నాడు ఆక్షేపణగా. విశాల పమిట సవరించుకుని "నాకు లలిత కల్పిందే కావాలి" అని అంది. పెద్దావిడ కాంతని చంకనేసుకుని "ఏమే నువ్వు కల్పే మాట యితే మీబావగారిని ఇప్పుడే లెమ్మంటా" అని అంది. విశాల, సుబ్బారావు పది రోజు లలో యింత మారటానికి కారణం తెలీ లేదు అండాళుకి. బుజ్జిగాడు పలక పుల్ల తీసుకుని "బాబూ!...నాకు అ, పూలు రాసియ్యవు?" అని అడిగాడు.

"ఒదినా!....వీడికి ఈ ఏడు అక్షరా భ్యాసం చెయ్యాలమ్మా.." అన్నాడు. ఒదినగారు కాంతను జోకొడుతూ "ఏదో మాష్టర్ని పిలిచి ప్రారంభించటమే కాని అలాటివి ఏవీ జరగనక్కరలేదు" అని అంది. సుబ్బారావు నవ్వుతూ "ఒరేయి బుజ్జీ నువ్వు పిన్నిలా చదువుకోవాలి, తరు వాత పిన్నిని నీకు మాష్టరుగా నియమించా. ఆ,...విశాల! నీకు జీతం ఎంతో చెప్ప రేపట్నుంచి మా బుజ్జిగాడికి చదువు చెప్పాలి" అని అన్నాడు. విశాల ముఖం చిట్లించి "నా చదువు ఒకళ్ళకు చెప్పేం దుకు చెప్పించలేదు మా అమ్మ నాన్నాను" అని అంది కోపంగా. సుబ్బారావు మరీ హేళనగా నవ్వుతూ "చదివే వాళ్ళందరూ మేష్టర్లవాలని శాస్త్రమేముంది?...పాపం, నీ చదువు ఎందుకూ కొరకాదేమోనని అలా అన్నాను" అని అన్నాడు.

ఇంక పరిస్థితి బాగులేదని గ్రహించి అండాళు మరిదతో "మీ రివాళ సినిమాకి గాని దేనికైనా వెడితే వెళ్ళండి. ఏదో మంచి సినిమా వచ్చిందని చెప్పింది వంటా విడ" అని అంది. "ఈ వంటావిడ ఎక్క డ్నుంచి దాపరించిందమ్మా ... మనకి... వంటవిషయం కాక ప్రపంచ విషయాలు కూడా తెలుసు కాబోలే" అని అన్నాడు. విశాల ఈ సందట్లో మేడమీదికి వెళ్ళిపో యింది. ఆ మధ్యాహ్నం అలా ఎందుకు జరిగిందీ అంతు తెలీలేదు అండాళుకి. సాయంత్రం కొత్త భార్యాభర్తలు సినిమాకి వెళ్ళారు. బుజ్జిగాడు కూడా పోతానని మారాం చేశాడు. లలిత పైకి ఏడువక పోయినా కోపంగావుంది. ఒదిన యిద్దర్నీ గదిలోకి పిలిచి బుజ్జిగాడ్ని చంకనెత్తుకుని "పెన్నీ బాబు పోయే సినిమాలో పులులూ, సింహాలూ వున్నాయిటరా...మరి అవి పిల్లల్ని చూసి కరుస్తాయిట. అంచేత నువ్వూ లలితా రేపు రమణబాబుతో పోదురుగాని" అని అంది. లలిత ఏడ్పు నాపుకుని "రమణ ఎప్పుడు వస్తాడో యింకాను ఈ అన్నయ్య యింత బాగా తీసికెళ్ళాడా యింక వాడు తీసికెడతాడు" అని అంది. ఒదిన లలిత మొహంలోకి చూస్తూ మాడు అమ్మాయి,.. వాళ్ళు మొగుడూ పెళ్ళామూను ఏం, మరి అలాటప్పుడు నువ్వూ బుజ్జి పోతామంటే మిమ్మల్ని ఎలా తీసికెడతారు? బుజ్జిగాడు నిద్రపోతాడు నువ్వు వుండలేవేమోను. ఇలాటివి నీ వయసుపిల్ల ఆలోచించుకో వాలి గాని బుజ్జిగాడికన్న చిన్నదానివైతే ఎలాగమ్మా?..."అని అంది.

## 9

పదునూడేళ్ళ లలితను చూసేసరికి అండాళు కన్నతల్లికన్నా ఎక్కువ బాధ పడింది. మెట్రిక్యులేషను (అంటే మన వాళ్ళు స్కూలు ఫైనలుకు కూడా ఆమక్కే అంటారు) కి రెండు క్లాసులు తక్కువ చదువుతోంది. తన తోటికోడలులా పెద్ద చదువు చదివించాలో లేక పెళ్ళి చేయాలో తెలీలేదు. మామగారు ఏదీ చెప్పరు ఏ విషయం పట్టించుకోరు. ఇంక ఎవరి సలహా తీసుకోవాలి? ఆ రాత్రల్లా బాగా పడింది. మొగుడికి తన సందేహం వెల్లడి చేసింది. రంగారావు మంచినీళ్ళు తాగుతూ "దానికి యిప్పుడేం తొందర!...మన చిన్నాడి పెళ్ళానికి పద్దెనిమిదేండ్లదా కా కాలేదుగా..." అని అన్నాడు. కాని అండాళు అంత సులువుగా ఆలోచించ లేదు. ఇలాటి తల్లిలేని పిల్లని యింట్లో ఎన్నాళ్ళు అట్టే పెట్టుకుంటుంది. తన అత్త గారిలాగే తనూ...భయమేసింది. బుజ్జిగాడి కేసి, కాంతకేసి బాధగా చూసింది. "ఓయి భగవానుడా!...యీ యింటికి యింకా ఎన్ని అపసవ్యాలు చేయదల్చావో?..." అని కుమిలింది.

మళ్ళా రంగారావుగారు పెద్ద కవరు చించి లోపలి ఉత్తరాన్ని చదివేసరికి నిశ్చేష్టుడైనాడు. వుత్తరాన్ని తండ్రిచేతికిచ్చి "రామం మావయ్య యిన్నాళ్ళకి మనమాట జ్ఞాపకం పెట్టుకుని వుత్తరం రాశాడే!..." అని "అమ్మపోయినప్పుడు కూడా మనం ఏ కష్టంలో వున్నది గ్రహించలేదు" అన్నాడు. శర్మగారు వుత్తరాన్ని చదివి "పిచ్చిగాని, వాడు చెల్లెలు బతికున్న ప్పుడే మన్ని లెక్క చేయనప్పుడు అది లేక పోతే వుంటుందిట్రా...వచ్చే వాళ్ళకి మర్యాద లోటుచేయకపోవటం మనవిధి" అని కొడుకుని సమాధాన పర్చారు.

రామారావుగారు పెళ్ళాంతోను, సినిమా స్టార్లుకన్నా సున్నితమైన కుమార్తె లక్ష్మి తోను బండి దిగారు. బండిదిగడంలో నలి గిన పమిటను సవరించుకుంటూ వెళ్ళి మామయ్యకాళ్ళకి నమస్కారం చేసింది. అండాళు హాలులోని గోడకి చేరగిలపడి చూస్తూ నుంచుండి పోయింది. రామారావు పెళ్ళాం కాలిని యింటి పెద్దకోడల్ని చూసి చిరునవ్వు విసిరింది పూర్వపు విచారాలు మాసిపోయినట్టు. అండాళు అత్తగారు పోయినరోజున ఎంత బాధపడిందో మళ్ళీ అలాటి వేదన పడసాగింది. పైగా యింటికి వచ్చిన వ్యక్తి అంత అసభ్యంగా అంటే

కష్టాన్ని గ్రహించి కూడా దాన్ని ఎత్తక పోవటంతో చాలా చిరాకనిపించింది మనసుకి. రామారావు బావగారితోను మేనల్లుడితోను ఏదో మాట్లాడుతున్నారు. అండాళు నేలచూపుల్తో సమాధానమిచ్చింది. ఇదంతా గ్రహించినశాలిని "అమ్మాయి!... నువ్వు చిక్కిపోవటంతో నీమనసు ఎంత పరితాపం పొందిందో తెలుస్తూనేవుందమ్మా, యింతకీ ఆవిడిచ్చిపోయిన ఆ లలితని రమణని కాస్త స్థిరపడేదాకా కాస్తివా నీ అత్తగారు పరలోకంనుంచే ఆనందిస్తుంది." అని ప్రార్థించింది.

అండాళు ఎప్పుడూ తెలీని ఫేషన్లతో మిరుమిట్లు గొల్పుతోన్న లక్ష్మిని, తల్లిని చూసి చాలా ఆశ్చర్యపడింది. భోజనాల తరువాత మధ్యాహ్నం అందరూ హాలులో కూర్చున్నారు. రమణమూర్తి సెలవులకివచ్చి రెండురోజులయింది కాబోలు ఈ కొత్త చుట్టాల్ని చూసేసరికి కొంత లోపల విసుక్కున్నాడు. ఇంక శాలిని మొదలెట్టింది కలకత్తాగొప్పలు. "అమ్మాయి,...చూడు మా పిల్ల బి. ఏ. ప్యాసయేవరకూ మీ బాబుగారు వూరు కదలనన్నారు. ఏమిటో ఆడబిడ్డ పోయి మీరింత కష్టంలో వున్నా ఒక్క వుత్తరం ముక్క కూడా రాయలేకపోయారు. ఎప్పుడూ ఏదో ఆఫీసు పనితో తీరిక వుండదమ్మా. అంతా దైవాధీనం ఏది ఎలా కావాలో అలానే అవుతుంది" అని అంది. అండాళు వేళ్లు విరుస్తూ "అయితే లక్ష్మి బి. ఏ. ప్యాసయిందా?..." అని వూరుకుంది. "అదే ప్యాసయింది. యింకా చదువుతానంటే వద్దని వారించాను. మన కుటుంబాల్లో అంతలేసి చదువు లెందుకమ్మా!" అని అంది. అండాళు వికటంగా నవ్వి "అయితే లక్ష్మి ప్యాసయిన బి. ఏ. చదువులో లెఖ్ఖ కాదంటారా?...అయిదవ క్లాసు ప్యాసవని నాకన్నా చదివిందేగా!" అని అంది. లక్ష్మి చదివే పుస్తకాన్ని దాచేసి "పెద్దక్కయ్యకన్నా, చిన్నక్కయ్య ఎక్కువ చదివిందనుకుంటా అమ్మా!...మొగైతే మన వూరుకన్నా ఈ వూళ్లో చదువుకునేవాళ్లు, తక్కువనుకుంటానే" అని అంది. అండాళు నవ్వుతూ "ఎందుకు కాదమ్మా...మీ వూరు కలకత్తా ఎంత బస్తీయో మనుష్యులు కూడా అంత నాగరీకులే మరి ఈ వూళ్లో మావంటివాళ్ల సంఖ్యే ఎక్కువ" అని అంది. మొత్తానికి అండాళు వచ్చిన చుట్టాలతో ఆ సాయంత్రందాకా వాదిస్తూనే వుంది. ఎఫ్. ఏ. ప్యాసైన విశాల, బి. ఏ. ప్యాసైన లక్ష్మి స్నేహాన్ని కలుపుకున్నారు. లక్ష్మికి పెద్దవిడకన్నా చిన్నావిడ ఎక్కువ నచ్చింది.

"చిన్నక్కా!...యిక్కడివాళ్లు కాళ్ళకి ఏదో అన్ నేచురల్ కలర్ గా కన్పించే ఆ పసుపులో పలపరికిణీ లేకుండా చీర ఇవన్నీ ఎందుకు అలవాటు చేసుకున్నారో తెలీదు. ఏది ఎలావున్నా నాకిలాటి ఆచారాలు నచ్చుమంట" అని తన బస్తీతనాన్ని వ్యక్తపరిచింది. విశాల నివ్వెరపోయింది. అలాటి ఎత్తిపొడుపు మాటలు ఎవర్ని అంటోందో గ్రహించేందుకు ఆట్టేసేపు పట్టలేదు. పక్కనించి వింటున్న సుబ్బారావు, రమణమూర్తి విశాల నోటివెంట వచ్చే మాటకోసం వేచి వున్నారు. రమణమూర్తి గుటకమింగి "ఈ పక్కా బస్తీపిల్లవచ్చి కొంప ముంచేట్టుంది!" అని అన్నాడు బాధగా.

## 10

మర్నాడు అంతా ఎవరిపనిలో వాళ్లు మునిగివున్నారు. అండాళు వచ్చిన చుట్టాలకి యిదివరకు మొదట సుబ్బారావు కిచ్చిన తన పక్కగదే యిచ్చింది. అండాళు తన తోటికోడలు చదువుకున్నదైనా తనతో మాట్లాడేటప్పుడు మాత్రం తొణికేది కాదని గ్రహించింది. తరువాత ఈ పక్కా బస్తీపిల్ల లక్ష్మి యింట్లో అడుగుపెట్టగానే తన వీపుమీద ఎవరో చరచి చెప్పినట్టయింది. ఈపిల్ల తనలాగే స్థానం, కోడలు స్థానం ఆక్రమించవచ్చుని. పాపం!...యింట్లో ఏ అశాంతి అక్రమం లేకుండా జరపాలని అత్తగారితో తనుకూడా నిశ్చయించుకుంది కాని అలా జరిగేటట్టు కన్పించలేదు. ఏమైనా కానీండి ఈ లక్ష్మి యింట్లో భాగస్థురాలుగా వచ్చిందంటే తను విఫలురాలయిపోతుందని దృఢంగా నమ్మింది. రంగారావు మేనమామతో రాత్రిళ్లు మాట్లాడేసరికి అండాళు కొంత అనుమానపడి అడిగింది "మీ మామయ్య మాటకారిగా వున్నారు ఏమైనా కానీండి మీరు మీ మామకూతుర్ని మాత్రం కాస్త కనుకొలకుల్లో వుంచుకుని మాట్లాడండి వారితో" అని గట్టిగా నొక్కి చెప్పింది. మేనరికం మాట జ్ఞాపకానికి రాగానే "రమణకి అలాటి వెర్రివేషాలు కిట్టవసలు...ఇంతకీ వాడు యిష్టపడితే వాళ్ళ ఖర్మం వాళ్ళది మన ఖర్మం మనదీను. నువ్వీయింట్లో పెద్ద కోడలుగా గౌరవింపబడినన్నాళ్లే ఎవరినైనా దగ్గరవుంచుకునేది లేకపోతే ఎవరి అంతట వాళ్లు వెళ్ళమని రూఢిగా చెప్తానే..." అని పెళ్ళాన్ని సమాధానపర్చాడు.

అండాళు యిన్ని తెలుసుండి కూడా తోటికోడళ్లని దూరంచేసిందన్న మాట రాకూడదని తలచింది. లలిత మేడమీదికి వెళ్లి విశాలని, లక్ష్మిని చూసి వెనక్కి తిరగపోయింది. లక్ష్మి లలిత చేయిపట్టుకుని "ఏమే లలితా! నేను నీకు మామకూతుర్ని తెలుసా!..." అని అడిగింది. లలిత సిగ్గుతో తలవంచుకుంది. రమణ ఏదో పనివున్నవాడిలా లలితని పిలిచి పుస్తకం తెమ్మని చెప్పాడు. లక్ష్మి నవ్వుతూ "మిష్టర్ రమణా!...నువ్వు ఎమ్. ఎస్. సి. చదువుతున్నావని విన్నాను నీముందు ఆలోచనలేమిటి? ఫారిన్ వెడతావా?" అని అడిగింది. "మాకలాటి పెద్దకోరికలు లేవు. ఏదో చదివి ఏ విశాఖపట్నమో గుంటూరో వుద్యోగానికి పిలిస్తే వెళ్ళటమే" అని అన్నాడు. ఈ జవాబుకి చిన్న ఒదినగారు, లక్ష్మికూడా నవ్వారు. సుబ్బారావు పెళ్ళాన్ని పక్కకి పిలిచి "లక్ష్మితో అంత పూసుకుని తిరగొద్దు" అని అన్నాడు. విశాల యిలాటి మాట తన భర్త నోటివెంట వచ్చేసరికి ఆశ్చర్యపోయింది.

[ఇంకా ఉంది]

పగులగొట్టుచున్న తలనొప్పియా?



సారిడాన్ ను పుచ్చుకోండి

ఇప్పుడు క్రొత్త, ఆరోగ్య రక్షకమైన అభ్రకపు కాగిత ప్యాకింగులో దొరకును
ఒక బిళ్ల 2 అణాలు.
నొప్పిని పోగొట్టును- విశ్రాంతి నిచ్చును నవోత్సాహము చేకూర్చును.

వనితాలోకం

# పలుబడి

(పెద్దకథ)

జి. పార్వతి

## 11

లలిత రోజురోజుకూ నల్లబడిపోయి చిక్కిపోతూంది. కాంతి రెండేళ్ల పిల్లయినా అస్తమానూ, ఏడుపుతోనూ, పేచీలతోనూ విసిగిస్తోంది బుజ్జిగాడు ఏం చేస్తూంటాడో ఏమోగాని ఎప్పుడూ డబ్బులు కావాలని ఏడ్పే! ... ఇదంతా కాక తోటికోడలుగారి రాక, కొత్తచుట్టాలు యివన్నీ అర్థం కాని పరిస్థితిగా మార్చాయి ఆండాళుకి. విశాల వేవిళ్లబ్బాకూడా కొంత సంతోషం కల్గించింది తనకి ఇప్పుడు భోజనం కూడా మేడమీదే జరుగుతోంది. వంటావిడ, నూకాలు బుగ్గలు నొక్కుకుంటూ "ఏమమ్మా! ... వేవిళ్లు అయితే మాత్రం, అంత అపురూపమా!.. ఏమైనా చిన్నబాబు మోసపోయాడు." అని ఏమేమో అంటున్నారు. ఆండాళు కళ్ళెత్తిచూసి "ఎందుకంటే దాన్నంటారు? నేను యీ యింట్లో పని నడిపిస్తుంటిని, వంటకి మనిషి పైమనుషులు వుండగా దాని అవసరమేముంది? అందుకనే మేడమీద వుండమన్నాను" అని ఎదటివాళ్ల నోరు నొక్కింది.

లలిత పెద్దమనిషి అవటంతో ఆండాళు మరికాస్త కలవరపడింది. ఆరాత్రి శర్మగారు ధైర్యంగా కోడలు ఎదుటకు వచ్చి మాట్లాడారు. సుబ్బారావు విశాఖపట్నం వుద్యోగానికి ప్రయాణం కట్టాడు రమణ లలితని స్కూల్ ఫైనలు ప్యాసుకానిదే పెళ్ళి వద్దని పట్టుపట్టాడు. ఆండాళు ఏమీ అనలేకపోయింది. శర్మగారు కోడలుకేసి, కొడుకులకేసి ఒకసారి చూసి "లలితకి పెళ్లి చేయటమే మంచిదిరా, ఆపని తీరిపోతే ఎవరి దార్ని వాళ్లుండొచ్చు. ఆపైన కావాలంటే అత్తవారే చదివించుకుంటారు" అని వెల్లడించారు. రంగారావు, రమణ ఏమీ అనలేకపోయారు. వాళ్ళు నవీనప్రపంచంలో వున్నా తండ్రిని ధిక్కరించే దమ్ము లేనివులే!...

విశాల, సుబ్బారావు విశాఖపట్నం ప్రయాణం కట్టారు. క్రితం రోజున విశాలని బజారు తీసికెళ్ళి చిన్న సంసారానికి సరిపోయే సామాన్లు కొనియిచ్చింది. ప్రసాదరావుగారు కూతుర్ని పంపమని రాసినా సుబ్బారావు అలా వీలు కాదన్నాడు. ఇంక మామగారు అల్లుడి ఎదుట గట్టిగా ఏమీ అనలేకపోయాడు కూడాను. ఆండాళు తోటికోడలికి చీర్లు, దుప్పట్లు అవి కొనియిచ్చింది. విశాల ఎంత యింటితో సంబంధం కల్పుకోకపోయినా ఆఖరు రోజున పెద్దకోడలి ప్రేమ, అభిమానాలకి అమితాశ్చర్యం పొందింది వెళ్లేరోజు పెద్దావిడ కాళ్ళకి నమస్కారం చేసి "అక్కయ్యా!...నావల్ల ఎన్నో తప్పులు జరిగుండొచ్చు. అవన్నీ నువ్వు క్షమించాలి" అని అంది ఆండాళు నవ్వుతూ "తప్పులు చేయటానికి క్షమించటానికి నేను లెక్కల మేష్టర్ని గాదు నువ్వు విద్యార్థినివి కావు" అని నవ్వింది. సుబ్బారావు ఆఖరిసారిగా బుజ్జిగాడ్ని కాంతని ఎత్తుకుని ముద్దాడి యిద్దరికీ తలోక రూపాయి చేతిలో పెట్టాడు. శర్మగారు కొడుకు కోడల్ని దీవించారు. ఆండాళు మరిదిని పక్కకి పిలిచి "చూడు...నువ్వు అన్నీ తెలుసున్నవాడివి. నీ పెళ్లాం ఏదో తెలీక ఏమాటలయినా అన్నా గాని నువ్వు ఈ యింట్లో అలవాట్లని ఆచారాన్ని పాటించాలి నా తరువాత అదే యీ యింటికి అధికారి తెలిసిందా?..." అని అంది. ఈమాటకి అర్థం సుబ్బారావు గ్రహించకపోలేదు. ఒదినగారి ఎదుట తలవూపి "ఒదినా!...ఈ యింటిని ఏలే చాకచక్యం నీకుగాని మరెవరికీ వుండదు. లలితని, నన్నూ, రమణని తల్లికన్నా ఎక్కువ అభిమానంగా చూశావు ఈ యిల్లు ఏ అశాంతీ లేకుండా నడిచిందంటే అదంతా నీ ఏలుబడే" అని అన్నాడు. అంతా వింటున్న రంగారావు, శర్మగారు అంతర్యంలో చెప్పలేని బాధ అనుభవించారు.

## 12

శర్మగారికి తన అప్పకొడుకు భాస్కర్ యింజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతోన్నట్టు గుర్తు వచ్చింది. భాస్కర్ తల్లితో తను యింటర్ ప్యాసైన కొత్తలో కాబోలు మేనమామ యింటికి వచ్చాడు. లలితను చేసుకోవాల్సుందని అన్నది మేనత్త. కాని చాటున రంగారావు, సుబ్బారావు "కాద"న్నారు. నిజానికి శేషమ్మ లేనిదనే చెప్పాలి ఉన్న నగలూ యిల్లూ తాకట్టుంచి కొడుకు చదువు చెప్పిస్తోంది. డబ్బు సహాయం కోసం అన్నగార్నడిగింది అన్నగారు ఎంతిచ్చాడోగాని అంత తృప్తిగా లేరు శేషమ్మకు. పైగా మరొక యిద్దరు మొగపిల్లలు, ఒక కూతురు వున్న యింట్లో లలిత సుఖపడలేదని గ్రహించి తరువాత ఆలోచిస్తానన్నాడు అన్నగారు. ఈ మాట ఎత్తేసరికి ఆండాళు అదిరిపడింది. "ఏమైనా అనండి కానీ, మన లలితనిచ్చి ఎంత సుఖపడతామో మీకు తెలిసిందే... పిల్లాడు ఒంటరిగాడు కూడా కాదు, ఏది ఎలావున్నా లేని యింట్లో, తెల్లారి లేచి ప్రతీదీ తడుముకు నేదోట, యిటువంటి తల్లిలేని పిల్ల చిట్టితల్లి వెళ్ళవుండలేదు ఏమైనా కానీండి అన్నగార్లకి ఒదినగారికి ముఖ్యంగా కన్నతండ్రికి ఒక్క చిన్న నలుసులాటి పిల్ల, ముద్దుబిడ్డ బరువయిందా? - మీరు వెంటనే వాళ్ళకి లలిత మీకు కాదని రాయండి..." అని ధాటీగా చెప్పేసరికి మామగారు మాట్లాడలేకపోయాడు.

దైవవశాత్తు భాస్కర్ సెలవుల్లో మేన




మీ డబ్బు ఆదాయము చేయుటకుకూడ హమాంలాటి సబ్బే లేదు - ప్రతి బిళ్ల ఎంతో కాలము వచ్చును!
అది మంచి సబ్బు అని మీకు నిశ్చయముగ తెలుసు. ఎందుకంటె అది టాటా తయారు.

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వాహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.
టాటా స్పోర్ట్సు రెవ్యూ ప్రతి మంగళవారము, లక్ష్మివారము, శనివారముల రాత్రి 9 గంటలకు రేడియో సిలోన్‌లో వినండి

TS 9775 (R)

# ★ ఏలుబడి ★

మామదగ్గరికి వచ్చాడు. రమణ, రంగా రావు అతని రాకకు సుతరామూ యిష్టపడ లేదు. లలిత గదిలో కెళ్లి మాట్లాడటం అదీ మామే సరికి ఆండాళ్లు ఖంగారుపడింది. లలిత వయస్సు వచ్చిన పిల్ల. నిజంగా ప్రేమసముద్రం భాస్కర్ తోటి కట్టు తెగి ప్రవహిస్తే యింకేమైనా వుందా!...ఈ వయసులో అలాటి మొగాడితో సంబంధం తప్పక ఏర్పడి తీరుతుంది. అంతా బుర్రలో తిరిగేసరికి భాస్కర్ మీదుంటే ఏవ్యాభావం కఠినరూపం దాల్చింది. భాస్కర్, లలిత పుస్తకాలన్నీ చూసి "ఏమే లల్లూ!...నీ సైన్సుపుస్తకం మీద అట్ట చాలా బాగున్నట్టుంది. అట్ట చూస్తుంటే లోపలి గ్రంథం చదువుతూన్నట్టు లేదే!..." అని వేళాకోళం చేశాడు. లలిత కోపంగా "చూడు అబ్బాయి, నువ్వు నన్ను లల్లూ అని పిలిస్తే బాగు లేదు. పూర్తిగా పేరెట్టి పిలిస్తే పిలు. లేకపోతే నాతో మాట్లాడే అవసరం లేదు" అని అంది. భాస్కర్ నవ్వుతూ "మరైతే పిల్చే వాళ్ళందర్నీ ఎలా ఆపగలవు?..." అని అడిగాడు. "పిల్చేవాళ్లెవరు?......అన్నయ్యలు, నాన్నాను. వాళ్లకి నాకు పేరెట్టే అధికారం ఎలా వుందో, పిల్చే అధికారమూ అలాగే వుంది" అని అంది. "ఓహో! పేరు మీ నాన్న అమ్మ పెట్టారుగాని అన్నలు వాలాగే ప్రేమతోనే పిలుస్తారు" అన్నాడు. "నిజమే...మా అన్నలకుంటే ప్రేమ ఎవరివ్వగలరో వాళ్లే పిలవాలి. ఆ ప్రేమ నాకెవ్వరు యివ్వలేరు..." అని అంది. "లేదు...ఆ ప్రేమ మరొక వ్యక్తి కూడా యిస్తాడు. అదెవరో నీకే తెలుసు" అని గుటకరించాడు. అర్థంకానట్టు ఒకసారి భాస్కర్ ముఖంలోకి చూసి తల వంచుకుంది. ఒళ్ళంతా విద్యుత్ ప్రవహించినట్టయింది. అక్కడే ఆ వాతావరణంలో ఒక క్షణం కూడా వుండలేకపోయింది. అలాటి మాట ఎందుకు తను అన్పించాలి అని అనుకుంది. భాస్కర్ కుర్చీలో కూర్చుని నోట్సులన్నీ తిరగేస్తున్నాడు.

ఒదినగారు లలితను పిలిచి "అత్తకొడుకైతేమాత్రం, అంత మితిమీరి మాట్లాడకూడదు లలితా... నువ్వు వయస్సు వచ్చిన పిల్లవి నీకు సంబంధాలు చూస్తుంటిమి మరి జాగ్రత్తగా మసులుకోవాలి తెలిసిందా?" అని అరిచింది. లలిత ఈమాట విన్నంతనే చాలా బాధపడింది. రాత్రికి తలనొప్పి వచ్చింది కూడాను. భాస్కర్, రమణ అంత శత్రువులులా లేకపోయినా ఏదో కొస్త మాటా మంతి వున్నదిగా!...రమణ గది మేడమీద వుండటంచేత భాస్కర్ కూడా అక్కడే వుంటున్నాడు. రమణ స్నేహితుడి పెళ్ళికోసం పక్క వూరు వెళ్ళాడు. లలిత తలనొప్పితో గదిలో కూర్చుంది. ఒదినగారు కాంతకు అన్నం పెడుతోంది. బుజ్జిగాడు మేడమీదికి రమ్మని గొడవ చేశాడు. బుజ్జిని తీసుకుని మేడెక్కింది లలిత. కొబ్బరిచెట్లగాలి ఎగర కొడ్తోంది మేడమీద కెళ్లగానే బుజ్జి పడుకున్నాడు లలిత అన్నగారి పుస్తకాన్ని తీసి తిరగేస్తోంది "లలితా!..." ఎవరిస్వరమో వినిపించింది డాబామీదకి వచ్చింది. "నువ్వా..." "అవును నేనే. నేనే పిల్చా నిన్ను..." అన్నాడు భాస్కర్. లలిత వెనక్కి తిరిగి వెళ్లబోయింది. భాస్కర్ చెయ్యిపట్టుకుని ఆపి "నాతో మాట్లాడకూడదు కాబోలేం ... నిజానికి మేము లేనివాళ్లం. మీనాన్న అన్నలు నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తారు. గొప్పవాళ్ల బిడ్డలు మాతో ఏంమాట్లాడుతారు లలితా!.."అని అన్నాడు. లలిత నిశ్చేష్టురాలయింది. "కాదు ... భాస్కర్...నా మనసులో గొప్ప, బీదకి తేడాలేదు. నేను తల్లిలేని పిల్లని. నాకి ప్రపంచంలో నా జన్మలేదు"అని అంది. భాస్కర్ యింకా చనువుగా దగ్గరకు జరిగి "నినొక్కవిషయంఅడగనా?..." అన్నాడు శంకిస్తూ లలిత తల ఒంచుకుంది. "నిన్ను పెళ్ళిచేసుకోవాల్నుంది లలితా... యిప్పుడుకాదు రెండేళ్లదాకా పెళ్ళిచేసుకోను యింతలో కొంత డబ్బు చేరవేసి మాతమ్ముడి చదువు చెప్పిస్తా..."

## 13

లలిత జవాబీయకపోవటంతో భాస్కర్ మనసు కొంత ఖేదపడింది ధైర్యం చేసి రాత్రి మేనమామని అడిగాడు "లలితని ...చేసుకోవాల్నుంది నాకు, నీ కిష్టమేనా?" అని. మేనమామ తెల్లబోయి చూశాడు. సమాధానం యివ్వకపోవటం చూసి తనేదో అపచారం చేసినట్టు బాధపడ్డాడు. కొంత తమాయించుకుని అన్నాడు "అలాగే ఆలోచించి చెప్తాలే ..." అని. భాస్కర్ యింక అక్కడ ఆ యింట్లో వుండలేకపోయాడు. ఆ మర్నాడు ప్రయాణమై వెళ్ళిపోయాడు. లలిత ఏదో దెబ్బతిన్నట్టు బాధపడసాగింది. భాస్కర్ అన్న ప్రతీ ముక్క చెవుల్లో

ప్రతిధ్వనిస్తున్నాయి. బీదవాళ్లా...వాళ్లూ తిని డబ్బున్నవాళ్లకిమల్లే కాకపోయినా స్వల్పంగా బ్రతుకుతారుగా!...అయినా తనకి డబ్బుతో కన్నా మనసే ప్రధానంగా కన్పించింది.

లలిత జ్వరంతో ఏమేమో పలవరించటం అదీ చూచేసరికి అండాళు ఆందోళిత అయింది శర్మగారు కంట్లో వత్తులు వేసుకుని రాత్రీ పగలూ మంచం మీదే కూర్చుంటున్నారు. "అమ్మా...చిట్టితల్లీ... నీకు జ్వరం ఎందుకు వచ్చిందమ్మా?...ఈ ప్రాణిని యింకా ఎంత బాధపెట్టదల్చుకున్నావమ్మా!" అని వాపోయారు. లలిత తండ్రిచేతిని తన నుదుటిమీద వుంచుకుని "నాన్నా...నాకు అమ్మ జ్ఞాపకం వస్తోంది నాన్నా...నేను బ్రతికేమి ప్రయోజనం?..." అని అనసాగింది. అండాళు కళ్లలో నీరు తిరిగింది. శర్మగారి పెదిమలు ఒణకసాగాయి. ఇంట్లో ఎవరికీ శాంతి లేదు. రంగారావుగారు కోర్టుకూడా మానేసి డాక్టరుయింటికి తెగతిరుగుతున్నారు. అండాళు అనుకుంది మనసులో. శాంతి... మనుష్యులు తెచ్చే అశాంతి కొంత, భగవంతుడు కల్పించేది కొంత. లలిత సుఖపడాలని, అత్తవారింట్లో ఒక మహాలక్ష్మిలా నగలతోను, పట్టుచీరలతోను కలకల మంటూ వుండాలనీ వూహించింది. కాని భగవంతుడు ఏంచేస్తాడో...

నాల్గవరోజు రాత్రి చాలా ఖంగారుపడ్డారు. ఏ టైఫాయిడో అని అనుకున్నారు. లలిత ఏదో మూడు అక్షరాల పదం అన్నట్టు వింది అండాళు. "భాస్కర్! నువ్వు బీదవాడివి కాదు...నాకు మనసే ప్రధానం..." అని. అండాళు అనుకున్నంతా అయింది. శర్మగారు నిట్టూర్చారు. భాస్కర్ నాల్గురోజులకోసం వచ్చి పెద్ద అపచారం అంటే ఏది అవకుండా ఆపుదామని ప్రయత్నించారో అదే జరిగి తీరింది.

శర్మగారు ఏమీ అంతు కనుక్కోలేక పోయారు. లలిత జ్వరం తగ్గుతుందని డాక్టర్ ధైర్యంచెప్పినా అది తగ్గేది కాదని అండాళు తనూ కూడా నమ్మారు. శర్మగారు లలిత తల నిమురుతూ "లలితా!... బంగారుతల్లీ! ... భాస్కర్‌ని పిలువమన్నావా?..." అడిగారు. లలిత కన్ను విప్పి చూసింది. ఏదో తెలీని చిరునవ్వు పెదాలమీద మెరిసింది. రంగారావు అభిమానంతో తల ఒంచుకున్నాడు. అండాళు అంతు తెలియని ఆవేదన పడింది.

## 14


భాస్కర్ రావటంతో లలితజ్వరం పటాపంచలయింది. భాస్కర్ లలిత చేతిని తన చేతిలోకి తీసుకుని "లలితా!...నీకు జ్వరం తగ్గేవరకు నేను వెళ్ళను. మందు తీసుకుని విశ్రాంతి తీసుకుంటే అదే తగ్గుతుంది" అని లాలించాడు. నిజానికి ఆ మర్నాడు లలిత మంచం నుండి లేచి మామూలుగా మసలుకోవటంతో అందరూ ఆశ్చర్యపడ్డారు. లలిత యిప్పుడు పెద్దకోసు చదువుతోంది. పైగా శరత్ రాసిన నవలలు పత్రికలు చదవటంతో తను మహావిజ్ఞాని అయింది "పరిణీత"లో జమీందారు బిడ్డయితే నేం? శేఖర్ లలితను ప్రేమించలేదూ?...అదే తన బుర్రలో మెదలసాగింది. కానైతే అక్కడ శేఖర్ గొప్పవాడు యిక్కడ తను గొప్పది.

ఆ రోజును భాస్కర్, లలిత ఒక మహా సుదినంగా భావించారు. భాస్కర్ లలితకు దగ్గరగా జరిగి అడిగాడు. "నావల్ల నీకు జ్వరం వచ్చిందా?...... నేనుండి ఏం ప్రయోజనం.. బీదవాడిని లలితా!..." అన్నాడు లలిత ఆ కౌగిలింత వేడిలో కరగిపోయింది. జీవితంలో ఎప్పుడూ పొందని ఆనందాన్ని పొందింది. "భాస్కర్!...బీదతనం నీ ప్రేమలో మాత్రం లేదు. అందుకనే నువ్వే...యింకా నాబీదా బిక్కి తేడాలు ఎత్తవద్దు నా ఎదుట..." అని అంది.

తెల్లారేసరికి అందరూ కొత్త వికాసాన్ని పొందారు. అండాళు మనసులో ఖేదపడినా ఏదోవిధంగా లలితమనస్సు స్థిమితనకి ఆనందం. మధ్యాన్నం విశాలకి కొడుకు పుట్టాడనివుత్తరం వచ్చేసరికి లలిత,అండాళు చాలా ఆనందపడ్డారు. బారసాలకి కావలసిన వస్తువులన్నీ సమకూర్చి ప్రయాణమయ్యారు. సుబ్బారావు లలిత జ్వరం తగ్గిందనగానే పెద్ద వుత్తరం రాశాడు లలితకి "తను వచ్చేప్పుడు లలితకి మంచి చీర తెస్తానని." రమణ ఖంగారుపడుతూ పెళ్ళిగామలిచ్చాడు. లలితకి యింకేం కావాలి?... నెత్తిపైన వుంచుకుని పూజించే అన్నలు,


# శుద్ధమైన సువాసనగల మంచి కాఫీ

మీరు సులభంగా కొనగల ధరకు!




ప్రతియొక్కరు
కొనదగు చక్కని కాఫీ!

STC 4538

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్సు: కొత్తగూడెం కాలరీ కో ఆపరేటివ్ స్టోర్సు.
ఖమ్మంమెట్టు ఏజెంట్లు: మెసర్సు రాధాకృష్ణ జనరల్ స్టోర్సు, కసబారోడ్డు, ఖమ్మంమెట్టు.

## ★ ఏలుబడి ★

ఆదరించే ఒదినగారు, ప్రాణాధికంగా ప్రేమించే భాస్కర్ లలిత కొత్త మేనల్లుడికి సేటిన్‌చొక్కా అదీ కొనివేరేఇచ్చింది. బుజ్జిగాడు పెద్దవాడయినట్టు లలితా!... కొత్త తమ్ముడు నన్ను "అన్నా!" అని పిలుస్తేనే వూరుకునేది లేకపోతే నేను కొడ్తాను అని అన్నాడు లలిత నవ్వుతూ "నువ్వు నన్ను అత్తా! అని పిలుస్తే, వాడూ నిన్ను అన్నా! అని పిలుస్తాడు" అని అంది. అత్తా మేనల్లుడి సంభాషణ విని ఆండాళు నవ్వుకుంది

శర్మగారు తన కూతురు సుఖపడటం కోసం అడ్డు లేకుండా భాస్కర్ తమ్ముళ్ళకి తనే చదువు చెప్పిస్తున్నాడు. ఒక చెల్లెలు మూడు నాళ్ళ ది. మరొక చెల్లిని ఏదో మామూలు సంసారులకిచ్చి పెండ్లి చేశారు. లలితని ఏడాదిదాకా పెండ్లి చేసుకోనన్నాడు భాస్కర్. ముందర కొంచెం నసిగినా రంగారావు ఆండాళు ఒప్పుకున్నారు. భాస్కర్ చదువు ఆవిటితో సరి. లలిత స్కూలు ఫైనల్ పరీక్షకూడా అంతే!...

## 15

రమణ, రామంమామయ్య రాసినవుత్తరం చదివి చికాకుపడ్డాడు. అన్నగారిని పిలిచి ఆబ స్టీపిల్ల నాకు రోత పుట్టించిందిరా. నేను దాన్ని ససేమీ చేసుకు నేది లేదుఅని అన్నాడు. ఆండాళు అంతా వింటూనే పమిటచాటున నవ్వు నాపుకుంది.

రమణచదువుకూడా అయిపోయింది. జబ్బల్‌పూర్‌లో వుద్యోగానికి వెళ్లాడు. లలిత పరీక్ష ఫ్యాసవటం భాస్కర్ క్లాసు తెచ్చుకోవటం యింట్లో వాళ్లంతా సంతోషపడ్డారు. ఆండాళు ముహూర్తం చూసి కానియ్యమంది పెండ్లి శ్రావణమాసంలో పెళ్ళి వైభవంగా జరిపి అంతా చేతులు దులుపుకు కూర్చున్నారు భాస్కర్, లలిత విజయగర్వంతో ఆరాత్రి మైమరిచారు. వాళ్లు కొన్నినెలలుగా వేచివున్న రోజు అదే!.. కొత్తఆనందం కొత్తశోభ అంతా కొత్తే ఆ దంపతులకి.

ఆండాళు లలితను విడువలేక విడువలేక వదిలింది. వెళ్తూ లలిత తండ్రి భుజం పైన తలుంచి బావురుమంది. రంగారావు తల నిమిరి "లల్లూ! ... నీకెప్పుడు ఏది అవసరమైతే అది వెంటనే క్షణాలలో పంపుతా" అని అన్నాడు. ఆండాళు గదిలోకి తీసికెళ్ళి పాతిక రూపాయిలు చేతిలోవుంచి యిది నా సొమ్ము నీకేది కావాలో అది కొనుక్కో అని అంది. భాస్కర్ లలితను తీసికెళ్ళిపోయాడు.

విశాల పిల్లాడ్ని తీసుకుని వచ్చింది పిల్లాడికి పాకడంవస్తే పడిపోతాడన్న భయంతో తోటికోడలుగది పక్కగదిలోనే వుంటోంది. సుబ్బారావు సెలవుమీద యింటికి వచ్చాడు నెల్లాళ్లతరువాత పెళ్ళాన్ని తీసికెళ్ళవచ్చని అప్పటికి బాబుకి అయిదవనెల వచ్చి కాస్త ఎత్తుకునేందుకు వీలుగా వుంటాడని...బుజ్జిగాడు అప్పుడప్పుడు తమ్ముడ్ని ఎత్తుకోటానికి ప్రయత్నించటం వాడు ఏడవటం ఒక అలవాటయింది. శాంత ఐదేళ్ల పిల్లయింది. ఆండాళు, శర్మగారు లలిత బదులు శాంతని చూసి తృప్తిపడుతున్నారు. ఆండాళు లలితకి తరుచూ వుత్తరాలు రాస్తూనే వుంది. కొత్తకాపరానికి అన్నీ అమిర్చి పంపినా వెంటనే భర్తతో చెప్పి ఐదువందలు పంపించింది.

ఆండాళు రెండురోజులుగా ఒంట్లో బాగోలేక బాధపడుతోంది. ఆరోజు జ్వరం కూడా ఎక్కువగా వుండటంతో యింట్లో కొంత అలజడిగా వుంది వంటావిడ ఎదురుగా వచ్చి "ఈవాళ ఏకూర చేయమన్నారమ్మా? ..యింట్లో చింతపండు తక్కువగా వుంది. మిరియాలు, ధనియాలు మచ్చుకైనా లేవు" అని మొదలెట్టింది. నూకాలు విసుక్కుంటూ వచ్చి "చూడండమ్మా... బుజ్జి అబ్బాయిగోరు ఆ కర్రపుల్లతో నా నడుం బద్దలుకొట్టేశారు, చీపురు పాడు చేసేశారు" అని మొత్తుకుంటోంది. అంతా వింటున్న ఆండాళుకి ఏం చేయాలో తోచ లేదు తను రెండురోజులు బాగోలేక లేవకపోతే అంతా ఎవరిపనులు వాళ్లు మర్చిపోతారు అని అనుకుంది సుబ్బారావు పెళ్లాన్ని పిల్చి "ఒదిన బాగోలేక పడుకుంటే నువ్వు చూడకూడదుటే..." అన్నాడు. విశాల తిప్పుకుంటూ "బాబు నేను లేనిదే ఒక క్షణం వుండడు. అయినా నేను ఈ యింటిని ఏలే చాకచక్యం కలదాన్ని కాదని మీరే అన్నారుగా!..." అంది నిష్టూరంగా.

సుబ్బారావు తన భార్య చదువుకున్నదని ముందర సందేహించినా తన యింట్లో పరిస్థితులవల్ల కొంత మారకపోదని తల్చాడు. కాని అలా కాకుండా స్త్రీలోవుండే ఈర్ష్య, అభిమానం ఏకమై విశాలమనసుని మరింత కఠినపర్చాయి తన అభిప్రాయం యింట్లో వున్నవాళ్లందరూ పెద్దావిడ్ని కొక తన్నికూడా ఆడిగి అన్నీ చేస్తుండాలని. కాని అలవాటుపడ్డ తరువాత వాళ్లు వుప్పు, పప్పు ఎక్కడుందో తెలీని కొత్తమనిషితో ఎలా సంప్రతిస్తారు? ఈ మాత్రం కూడా ఆలోచించలేకపోయింది విశాల. ఆవేళ పెద్దావిడ ఒంట్లో బాగోలేకపోతే తన్నెందుకు అడగకూడదు? అదే తనని కలవరపర్చింది.

సుబ్బారావు సెలవు ఆఖరయింది. ఆండాళుకుకూడా కొంతనయమయింది. విశాలని తీసుకుని వెళ్లమని చెప్పింది ఆండాళు. పెళ్ళాన్ని, పిల్లాడ్ని తీసుకుని ప్రయాణమయ్యాడు సుబ్బారావు. బుజ్జిగాడు, శాంత వెళ్లిపోతామని అమ్మ చీర




టికెట్ కలెక్టర్:— ఈ పిల్లవాడు చూస్తే చాలా పెద్దగా కనిపిస్తున్నాడు. ఇంకా అర టికెట్టు చూపిస్తారేమండీ.

పిల్లవాని తండ్రి:— ఏమిటయ్యోయ్. మే మీ పిల్లవాడికి పదిహేను సంవత్సరాలనుంచీ అరటికెట్టే తీసుకుంటున్నాము తెలుసా? నువ్వు మహావచ్చి రూలు మార్చేస్తున్నావే.

—యమ్. నర్సింహారావు,
హైదరాబాద్.

పట్టుకుని ఏడుపు ఆరంభించారు. అది వాళ్ళ కెప్పుడూ మామూలే.

## 16

సంవత్సరం తిరిగేలోపునే లలితకి గాజులు పెట్టించటం పురిటికి రావటం జరిగింది. ఇంక పదిహేనురోజులు వుండనగా అండాళు జ్వరంతో పడుకుంది. లలిత తల్లిలేకపోయినా ఈ ఒదినగారితో తృప్తి పడింది. కాని తన ఆపత్సమయానికి భగవంతుడు ఆ సహాయంకూడా లేకుండా చేశాడని తల్లడిల్లింది. శర్మగారు స్వయంగా సుబ్బారావుకి పెళ్ళాన్ని పంపించవలసిందిగా వుత్తరం రాశారు. రంగారావు పెళ్లానికి వైద్యం చేయిస్తూనే వున్నాడు. అండాళు భర్తని పిల్చి "నామాట ఎలావున్నా లలితని లేడీడాక్టరుకి చూపించండి" అని గట్టిగా చెప్పింది.

మర్నాడు సాయంత్రం విశాలవచ్చింది. లలిత కొంత ఓపికలేని మనిషయినా ఒదినగారిదగ్గరే కూర్చుని కొంత వుపశాంతి పొందుతోంది. ఇంక ఆఖరిరోజు వచ్చింది. ఆరోజు అండాళు చాలా బాధపడింది. మొగుడితోను లలిత గది విడిచి రావద్దని చెప్పింది. తనకి ఏదో అంత్య క్షణాలు వస్తున్నవని ఎవరో తరిచి చెప్పారు. బుజ్జి శాంత తల్లిని విడవకుండా కూర్చున్నారు వెర్రి మొహం వేసుకుని. విశాల లలితపక్క కూర్చుంది. శర్మగారు, రంగారావు లలిత పక్కదగ్గర కూర్చుని కష్టాన్ని చూడలేక బాధపడుతున్నారు. లలిత బాధలో ఏడ్చింది. "నాన్నా!..అమ్మ లేకపోయినా ఒదిన వుందనుకున్నా. ఒదినకి ఎలా వుంది నాన్నా!..." అని ఏడ్చింది రంగారావు పెళ్ళాంపక్కదగ్గరకి వచ్చాడు. ఆమె చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు "ఎలా వుంది?..." అడిగాడు. "కొంచెం నీళ్ళు కావాలి..." అంది. మంచినీళ్లు అందించాడు. "లలిత కష్టపడుతోంది ఏ పిల్ల పుట్టిందీ వెంటనే చెప్పండి...వెళ్ళండి...అక్కడే వుండండి..." అంది అండాళు. రంగారావు చెల్లెలుగదిదగ్గర కెళ్ళాడు. పదిహేను నిమిషాల్లో కూతురు పుట్టిందని చెప్పింది మంత్రసాని.

అంతే...రంగారావు సంతోషంతో పెళ్ళాంగదిని చేరాడు. బుజ్జి, శాంత తల్లి చెరోవైపూ పడి ఏడుస్తున్నారు "అమ్మ లేవ్వే..." అని. రంగారావు పెళ్ళాం చెయ్యి పట్టుకున్నాడు. పెద్ద గావుకేక వేశాడు. సంతోషం, విచారం......అన్నీ ఏకమయాయి. ఇల్లు అశాంతి!...అశాంతి ...శాంతి...ఏదీ నిర్ణయించలేము. ఆఖరి క్షణంలో కూడా కన్న పిల్లలకన్నా ఆడబిడ్డ సంగతికే బాధపడింది. ఆమె ఏలుబడిలో ఎవరికీ అశాంతి లేదు

(అయిపోయింది)


జమ్మివారి
లివర్‌క్యూర్
బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు



నెలసరి మకాములు.

రోగుల సదుపాయం కొరకు, ఈ దిగువ తెలిపిన ప్రదేశాలలో నెలనెలా అదే నియమిత తేదీలలో మా డాక్టరును సంప్రతించుటకు ఏర్పాట్లు గావించబడినవి.

సంప్రతించు వేళలు { ఉదయం: 9 గం॥ నుండి 11 గం॥ వరకు మాత్రమే
మధ్యాహ్నం: 3 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు మాత్రమే

| ఊరు | తేది | విలాసము |
|---|---|---|
| నెల్లూరు | 6-వ తేది (ఉదయం మాత్రమే) | మె॥ సి. ఆర్. గోపాల్ బ్రదర్సు, కెమిస్టులు, ట్రంక్ రోడ్డు. |
| సికిందరాబాదు | 8-వ తేది (2 పూటలూ) | మె॥ డి. జె. పరెక్ & కంపెనీ, జుమ్మామసీద్. |
| హైదరాబాదు | 9-వ తేది (2 పూటలూ) | మె॥ డి. జె. పరెక్ & కంపెనీ, రెసిడెన్సీ రోడ్డు. |
| తెనాలి | 12-వ తేది (ఉదయం మాత్రమే) | మె॥ గుడివాడ హనుమంతరావు. జనరల్ మర్చంట్సు. |
| గుంటూరు | 14-వ తేది (2 పూటలూ) | మె॥ జయా మెడికల్సు, మెయిన్‌రోడ్డు. |
| మచిలీపట్నం | 16-వ తేది (2 పూటలూ) | మె॥ ఆనందా ఫార్మసీ, కెమిస్టులు, మెయిన్‌రోడ్డు. |
| ఏలూరు | 18 వ తేదీ (2 పూటలూ) | మె॥ రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, |
| రాజమండ్రి | 19-వ తేది (2 పూటలూ) | మె॥ ఈశ్వరదాస్ & కంపెనీ, మెయిన్‌రోడ్డు. |
| కాకినాడ | 20-వ తేది (2 పూటలూ) | మె॥ వి. ఎల్. మూర్తి & సన్, కెమిస్టులు, డ్రగ్గిస్టులు, మార్కెట్ రోడ్డు. |
| విశాఖపట్టణం | 21-వ తేది (2 పూటలూ) | మె॥ వైజాగ్ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు. |

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
జమ్మి బిల్డింగ్సు, మైలాపూరు, మద్రాసు-4
బ్రాంచిలు: బెంగుళూరు, తిరుచిరపల్లి, కుంభకోణం, విజయవాడ, విజయనగరం సిటి.